నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
ప్రకాశం | బాపట్ల
సోమవారం 19 ఆగస్టు 2024 పేజీలు 8

## ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన దామచర్ల, రియాజ్

వివరాలు 3 లో



# జిల్లాలో ఎస్‌ఐలు బదిలీలు

### 21 మంది ఎస్‌ఐలను బదిలీ చేస్తూ ఉత్తర్వులు విడుదల చేసిన ఎస్పీ దామోదర్



**ఒంగోలు, మేజర్‌న్యూస్ :** ప్రకాశం జిల్లాలో 21మంది ఎస్‌ఐలు బదిలీ అయ్యారు. ఈ మేరకు జిల్లా ఎస్పీ ఏఆర్ దామోదర్ ఆదివారం ఉత్తర్వులు విడుదల చేశారు. ప్రస్తుతం తాళ్ళూరు ఎస్‌ఐగా ఉన్న కె. విజయకుమార్‌ని దొనకొండ పోలీస్ స్టేషన్‌కు బదిలీ చేశారు. మద్రిపూడి ఎస్‌ఐ సిహెచ్ సాంబశివరావును త్రిపురాంతకంకి బదిలీ, పామూరు ఎస్‌ఐ ఎం. సైదా బాబుని మార్కాపురం టౌన్‌కు బదిలీ, దోర్నాల ఎస్‌ఐ పి. అంకమ్మరావుని మార్కాపురం రూరల్ పిఎస్‌కు బదిలీ, పిసి పల్లె ఎస్‌ఐ టి.రమేష్ బాబును మద్రిపూడి పిఎస్‌కు బదిలీ, ఎస్‌ఐ ఎం.మురళీని దర్శి పిఎస్‌కు బదిలీ, డిటిసి ప్రకాశం నుండి వై. నాగరాజుని మూండ్లమూరు పిఎస్‌కి బదిలీ, దిశ ఎస్‌ఐ వి. నాగమల్లేశ్వరరావుని టంగుటూరు పిఎస్‌కు బదిలీ, తర్లుపాడు ఎస్‌ఐ వి. సుధాకర్ కొత్తపట్నం పిఎస్‌కు బదిలీ, విఆర్ నుండి ఎస్‌ఐ వి. వేమనని పొదిలి పిఎస్‌కి బదిలీ, పుల్లల చెరువు నుండి బి. మహేంద్రను సింగరాయకొండ పిఎస్‌కు బదిలీ, టంగుటూరు ఎస్‌ఐ యు.పుర్ణారావు జరుగుమల్లి పిఎస్‌కు బదిలీ, వీఆర్ ప్రకాశం నుండి ఎస్. మల్లిఖార్జునరావు తర్లుపాడు పిఎస్‌కు బదిలీ, వీఆర్ నుండి బి.శివరామయ్యని మద్దిపాడు పిఎస్‌కు బదిలీ, బేస్తవారిపేట ఎస్‌ఐ బి.నరసింహారావు కంభం పిఎస్‌కు బదిలీ, వీఆర్ ప్రకాశం నుండి పి.అనీల్ కుమార్‌ని పెద్దారవీడు మిగతా 3లో

# తెలుగు రాష్ట్రాల్లో రాఖీ సందడి

**ఒంగోలు, మేజర్‌న్యూస్:** సోదర సోదరీమణుల మధ్య ప్రేమ, అనురాగం, ఆప్యాయతకు సంబంధించిన పండగగా రక్షా బంధన్ జరుపుకుంటారు. పురాణాల ప్రకారం ఈ పండుగ కృతయుగం నుంచి ఆచరిస్తున్నారు. ప్రతీయేటా రక్షా బంధన్ పండుగను శ్రావణ మాసంలోని శుక్లపక్ష పౌర్ణమి రోజున జరుపుకుంటారు. ఈ రోజున సోదరీమణులు తన సోదరుల చేతి మణికట్టుకు రాఖీలను కడతారు. సోదరులు కూడా సోదరీమణులకు నిత్యం రక్షణగా ఉంటానని హామీ ఇస్తూ, బహుమతి కూడా అందజేస్తారు. అయితే, ఈసారి రక్షాబంధన్ సోమవారం జరుపుకుంటున్నారు.

శాస్త్రాల ప్రకారం.. భద్రకాలంలో సోదరీమణులు తమ సోదరుల చేతికి రాఖీ కట్టకూడదు. ఆ సమయంలో రాఖీ కడితే అశుభం జరుగుతుందని చెబుతారు. భద్రకాలం ముగిసిన తరువాత సోదరులకు రాఖీలు కడితే మంచిదని పండితులు చెబుతున్నారు. సోమవారం భద్రకాల సమయం సూర్యోదయాన 5.33గంటలకు ప్రారంభమై మధ్యాహ్నం 1.33 గంటల వరకు ఉంటుంది. భద్రకాలం ముగిసిన తరువాత రాఖీ పండుగను జరుపుకోవచ్చు. మధ్యాహ్నం 1.34 గంటల నుంచి రాత్రి 9.08 గంటల వరకు శుభ సమయం ఉంటుందట. ఆ సమయంలో సోదరులకు రాఖీ కడితే

3 లో...



# గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలి

### జిల్లా పంచాయతీ అధికారి, వైద్య శాఖ అధికారులను ఆదేశించిన విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్



**అమరావతి, మేజర్‌న్యూస్ :** నియోజకవర్గంలోని అన్ని గ్రామ పంచాయతీలలో పారిశుద్ధ్య పనులు సక్రమంగా చేపట్టాలని జిల్లా పంచాయతీ అధికారి మరియు వైద్య శాఖ అధికారులను విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ ఆదేశించారు. గ్రామాలలో దోమలు విచ్చలవిడిగా వ్యాప్తి చెంది ప్రజలు డెంగ్యూ, గన్యా, టైఫాయిడ్ జ్వరాల బారినపడి తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని,అద్దంకి నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో ప్రజలు విషజ్వరాలు బారిన పడి పేదలు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లలేక స్థానికంగా ఉన్న ఆర్‌ఎంపీలను ఆశ్రయిస్తున్నారని,పలువురు ప్రైవేటు ఆసుపత్రుల్లో చేరి జేబులు గుల్ల చేసుకునే పరిస్థితి నెలకొందన్నారు.గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణ, ఫాగింగ్ ప్రతిరోజు విధిగా చేపట్టాలన్నారు. విష జ్వరాలకు సంభందించిన మందులు సరిపడా ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాలలో సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండేలా వైద్యశాఖ చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజలను విషజ్వరాల బారినపడకుండా వైద్య శాఖ అవగాహన కల్పించాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ను అప్రమత్తం చేసి ఆశ కార్యకర్తలు ఇంటింటికి వెళ్లి విష జ్వరాల గణన, పరిసరాల పరిశుభ్రత పై అవగాహన చర్యలు చేపట్టాలని ఆదేశించారు.

# ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలి



### ప్రకాశం జిల్లా నుండే ఉద్యమం ప్రారంభం

### మాలల యుద్ధభేరి వర్గీకరణ వ్యతిరేక సభలో మాజీ ఎంపి హర్షకుమార్ పిలుపు

**సింగరాయకొండ, మేజర్‌న్యూస్ :** ఎస్సీ వర్గీకరణను అడ్డుకుంటామని, ప్రకాశం జిల్లా నుండే ఉద్యమం ప్రారంభిస్తున్నట్లు మాజీ ఎంపి హర్ష కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని పాకల గ్రామంలో నిర్వహించిన మాలల యుద్ధభేరి వర్గీకరణ వ్యతిరేక సభకు విచ్చేసిన ఆయనకు మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య ఘన స్వాగతం పలికారు. ముందుగా గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం బైకు ర్యాలీ చేపట్టారు. అనంతరం సభలో ప్రసంగించారు. ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడాన్ని తీవ్రంగా తప్పుపట్టారు. ఎస్సీ వర్గీకరణకు అడ్డుకుంటామన్నారు. మాలలంతా ఒక్కటై పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ప్రకాశం జిల్లా నుండే ఈ ఉద్యమం ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు బిళ్లా చెన్నయ్య మాట్లాడుతూ ఏబిసిడి వర్గీకరణ చల్లదని, సుప్రీంకోర్టు రాజకీయాలకు లోబడి రాజ్యాంగాన్ని ఉల్లంఘించి తీర్పు చెప్పిందని అన్నారు. బిజెపి, టిడిపి ప్రభుత్వాలు అన్నదమ్ములుగా కలిసి ఉన్న మాల మాదిగల మధ్య మందకృష్ణ మాదిగను ఒక పావుల వాడుకొని దళితుల అనైక్యతకి తూట్లు పొడిచారని మిగతా 3లో

## ‘గ్రీన్ ఎనర్జీ ఛాంపియన్’గా ఆంధ్రప్రదేశ్‌కు అవార్డు

3 లో...

## ఉపాధి హామీ పనులు వెంటనే ప్రారంభించాలి

## పెద్ద అంకమ్మ తల్లి విగ్రహ ప్రతిష్ట పూజలు



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పాతనందాయపాలెంలో ఈ నెల 22 న కుంచాల వారి ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ పెద అంకమ్మ తల్లి ,విగ్నేశ్వరుడు ,పోతురాజు ,నాగ దేవతల ప్రతిష్ట సందర్భంగా ఈ రోజు శ్రీ గణపతి పూజ ,పుణ్యాహవచనం, శ్రీ మాతృశ్రీ పూజా రంభం, పంచగవ్యప్రాశము, యాగశాల సంస్కార ప్రయోగరంభము, ద్వారా పూజ ,తోరణపూజ తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కుంచాల నాగిరెడ్డి, నాగేశ్వరరెడ్డి, నాగబాబు రెడ్డి, నారాయణ రెడ్డి, రమేష్ రెడ్డి, రత్నారెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గాయపడిన యువకుడు మృతి



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ఆటో, ద్విచక్ర వాహనం ఢీ కొన్న సంఘటనలో బుద్దాంకు చెందిన ద్విచక్ర వాహనదారుడు మిద్దిబోయిన బాలకృష్ణ బాపట్ల ఏరియా వైద్యశాలలో చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి మృతి చెందాడు. శనివారం రాత్రి కర్లపాలెం యూనియన్ బ్యాంక్ ఎదురుగా జాతీయ రహదారిపై కర్లపాలెం నుంచి బుద్దాం వైపు వెల్లుచుండగా అరటికాయల లోడుతో వస్తున్న ఆటో ఢీకొంది. ఈ మేరకు ఇంచార్జి అనిల్ కుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇంపాక్ట్ ఫౌండేషన్ నుండి మోటివేషన్ వ్యక్తిత్వ వికాసం ట్రైనర్ గా కొడాలి సునీల్



రేపల్లే మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా,నగరం మండలం, మంత్రిపాలెంకు చెందిన కొడాలి సునీల్ కు ఇంపాక్ట్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు గంపా నాగేశ్వరావు, ప్రముఖ పబ్లిక్ స్పీకర్ ప్రదీప్, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాధవి , రామచందురుడు చేతులు మీదగామోటివేషన్ వ్యక్తిత్వ వికాసం ట్రైనర్ గా సర్టిఫికెట్ అందుకున్నారు. ఈ సందర్బంగా కొడాలి సునీల్ మాట్లాడుతూ ఈ రోజుల్లో విద్యా ర్థులు చదువులో బాగా వత్తిడి కి గురి అవుతున్నారు. మన పుట్టుక అనేది మన కుటుంబం కోసమే కాకుండా ఎంతో కొంత సమాజానికి కూడా ఉపయోగపడాలి అని అన్నారు. గవర్నమెంట్ విద్యార్థులకు ఇంపాక్ట్ ఫౌండేషన్ నుండి తను వంతు గా ఉచిత శిక్షణ ఇస్తాను అని కొడాలి తెలిపారు.

## క్రీస్తుమని కుటుంబంకు ఆర్థికసాయం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం పేరలి గ్రామం బక్కవారిపాలెంకి చెందిన జోగి క్రీస్తుమణి మరణించారు .పేరలి నరసయ్య , తిమ్మరాజు కృష్ణమూర్తి మెమోరియల్ చారిటేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ట్రస్ట్ చైర్మన్ డా. పేరలి బాలకృష్ణ మూర్తి గారి సహాయ సహ కారంతో కర్లపాలెం మండల టీడీపి పార్టీ అధ్యక్షులు ఏపూరి భూపతి రావు ,గేరా. ఏసుబాబు చేతుల మీదుగా మట్టి ఖర్చుల నిమిత్తం క్రీస్తుమణి 5000 ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమం లో కాగిత విజయ రాజు, దేవరం పాటి రాజా, మద్దిబోయిన బుల్లియ్య, జోగి సురేష్, జోగి రాజే ష్, దాసరి రత్నరాజు,జోగి పసి,జోగి ఇశ్రాయేలు, షేక్ జాని భాషా,షేక్ సుభాని జోగి బోజేష్, గేరా రవి, మల్లెల పీటర్ పాల్, గొర్రిముచ్చు బాలకృష్ణ, గ్రామస్తులు పాల్గొన్నారు.

# మాదకద్రవ్యాల రహిత సమాజ స్థాపన విద్యార్థుల లక్ష్యం కావాలి

**డాక్టర్ పి ప్రసూన రాణి**





బాపట్ల, మేజర్‌న్యూస్: విద్యార్థి దశ అత్యంత కీలకమైనదని, ఈ వయసులో విద్యార్థులు వివేకంతో మెలగాలని, వ్యసనాలకు బానిసలు కాకుండా జాగ్రత్త పడాలని బాపట్ల వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ డాక్టర్.పి ప్రసూన రాణి అన్నారు. కళాశాలలో నిర్వహించబడిన టొబాకో ఫ్రీ యూత్ 2.0 కార్యక్ర మంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మాట్లాడుతూ టొబాకో, టొబాకో సంబంధిత పదార్థాలను వాడరాదని, సరదాగా ప్రారంభమైన వ్యసనం ప్రాణాంతకం అవుతుందని ఆమె విద్యార్థులను హెచ్చరించారు. దుర్వ్యసనాలకు దూరంగా ఉన్న విద్యార్థులను సమా జం హర్షిస్తుందని, అందువలన ప్రతి విద్యార్థి ఆదర్శ జీవనం గడపాలని, మాదకద్రవ్యాల రహిత సమాజం ఏర్పాటు దిశగా కృషి చేయాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా పొగాకు, పొగాకు పదార్థాల పట్ల అప్రమత్తంగా ఉంటామని వాటిని ఎట్టి పరిస్థితులలోనూ ఉపయోగించమని విద్యార్థుల చేత ప్రమాణం చేయించారు. ఈ కార్య క్రమాన్ని ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు డాక్టర్ కాట్రగడ్డ శ్రీనివాసరావు, డాక్టర్ ఎం. శ్రీనివాసరావు, డాక్టర్ కె. విజయ ప్రకాష్, డాక్టర్ ఎం. సంధ్య నిర్వహించగా బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భరతమాత ముద్దుబిడ్డ నేతాజీ



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: 1943లోనే సింగపూర్ లో స్వతంత్ర భారత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ధీశాలి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని తెలియజేశారు బాపట్ల ఫోరం ఫర్ బెటర్ కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ 80వ వర్ధంతి సందర్భంగా ఆదివారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో మండల కార్యాలయం వద్ద వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు ఫోరం సభ్యులు. ఈ సందర్భంగా ఫోరం ఫర్ కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు మాట్లాడుతూ ఆనాడు సుభాష్ చంద్రబోస్ భారత సైన్యాన్ని కూడా నిర్మాణం చేసి.దేశ విదేశాల మద్దతు కూడగట్టి భఅరతమాత దాస్య విముక్తికి పోరాటం చేశారు. ఆయన అనేక దేశాలు సందర్శించి, వారి మద్దతుతో దేశ స్వాతంత్రం కోసం అహర్నిశలు పాటుపడ్డారు. బ్రిటిష్ వారి కళ్ళుగప్పి ప్రపంచమంతటా పర్యటించి, భారతీయులకు మద్దతు కూడగట్టారు.మొత్తం 11 సార్లు జైలు శిక్ష అనుభవించారు. జైహింద్ నినాదాన్ని జాతికి అందించారని అందుకే ఆయన భరతమాత ముద్దుబిడ్డ అయ్యారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం కార్యదర్శి డాక్టర్ పిసి సాయిబాబు, నాయకులు సి హెచ్ శ్రీధర్, చీరాల వెంకటేశ్వర రెడ్డి, కాగిత కోటేశ్వర రావు, నర్రా సాంబు, సురేష్, హర్ష, జేమ్స్ హై స్కూల్, బాపట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.

## సాయం చేస్తే వచ్చే సంతృప్తిని మాటల్లో చెప్పలేం: బండ్రెడ్డి గోపి



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: పేదలకు, అవసరార్థులకు ఎన్నో రకాలుగా సేవలు అందించిన ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ప్రారంభించి రెండు సంవత్సరాలు పూర్తయింది. తోటి వారికి తమ వంతు సాయం చేయాలని గొప్ప సంకల్పంతో పేదవారికి అన్ని విధాలుగా తోడుగా నిలవడంతో పాటు,వారి కష్టాలను తీర్చడం కోసం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు ఎప్పుడు ముందుంటారని ఆర్గనైజేషన్ అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి అన్నారు.ఆదివారం ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలోని రాజీవ్ గాంధీ కాలనీలో గిరిజనులకు, పురపాలక సంఘంకు చెందిన డంపింగ్ యార్డ్ లో గిరిజనులకు, మండల పరిధిలోని జమ్ములపాలెం పంచాయతీలో ఉన్న గిరిజ నులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు బండ్రెడ్డి గోపి స్నేహితుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆర్గనైజేషన్ ఏర్పాటు చేసి రెండు సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా నియోజకవర్గంలో అనేక ప్రాంతాల్లో ఉన్న రోడ్డు,కాలువలు వెంబడి నివసిస్తున్న పేద గిరిజనులను ఎంపిక చేసి వారికి దుస్తులు పంపిణీ చేస్తున్నట్లు వివరించారు. సాయం చేస్తే వచ్చే సంతృప్తిని మాటల్లో చెప్పలేం అన్నారు. ఆర్గనైజేషన్ వేదికగా ఎన్నో సేవా కార్యక్రమాల్లో తమ వంతు సాయం అందిస్తున్న సభ్యులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రానున్న రోజులలో కష్టాల్లో ఉన్న పేదలను ఆదుకోవడం కోసం ఎల్లప్పుడూ ముందుకు వస్తామని వివరించారు. అనంతరం చెల్లి అశోక్ కుమార్, బండి శ్రీనివాసరావు, విన్నకోట శ్రీనివాసరావు మాట్లాడారు.ఈ కార్యక్రమంలో గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు, కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణరాజు, సభ్యులు పులిపాటి అమ్మయ్య, కోటికుండల లక్ష్మణరావు, బొర్ల సురేష్,యాసం రాజా రమేష్, మోర్ల పాపాయ్, నరాల శెట్టి నాగరాజు, షేక్ సుభాని,తన్నీరు గోపి, భీమా కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నల్లమల ఘాట్ రోడ్డులో గంట పాటు స్తంభించిన ట్రాఫిక్



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని నల్లమల ఘాట్ రోడ్‌లో కర్నూలు-గుంటూరు రహదారిలో ఉన్న పిల్లల ఘాట్లో ఓ లారి మరమ్మత్తులకు గురై రోడ్డుకు అడ్డంగా నిలబడిపోవడంతో ట్రాఫిక్కు సుమారు గంట పాటు అంతరాయం ఏర్పడింది. కర్నూల్ నుండి పెద్ద దోర్నాల వైపుకు వస్తున్న లారీ మరమ్మత్తులకు గురై రోడ్డు మధ్యలో నిలిచిపోవడంతో ట్రాఫిక్ సమస్య ఏర్పడింది. దోర్నాల నుండి కర్నూలు వైపుకు వెళ్లే లారీ ఈ లారీని అధిగమించబోయి రోడ్డుకు అడ్డంగా నిలిచిపోవడంతో ఇటువైపు, అటువైపు, వాహనాలు ట్రాఫిక్‌లో నిలిచిపోయాయి. వాహనదారులు ప్రయాణికులు శ్రమించి రోడ్డుకు అడ్డంగా ఉన్న లారీని పక్కకు తీయడంతో ట్రాఫిక్ పునః ప్రారంభమైంది. గంట పాటు ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

## అర్బన్ సీఐ సురేష్‌ను కలిసిన రాజ భూపాల్ యాదవ్



గిద్దలూరు, మేజర్‌న్యూస్: అర్బన్ నూతన సీఐగా ఉద్యోగ భాద్యతలు చేపట్టిన సురేష్‌ని ఆదివారం వారి కార్యాల యంలో కలిసి పూలమాల శాలువాతో కొంగలవీడు గ్రామ సర్పంచ్ పందనబోయిన లక్ష్మి ప్రసన్న భర్త రాజ భూపాల్ యాదవ్, గోర్ల పిచ్చయ్య, పందనబోయిన బాలరాజు, ఆవులయ్య మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించి శుభాకాంక్షలు తెలి పారు. ఈనెల 22వ తేదీ నుండి 24 తేదీ వరకు కొంగల వీడు గ్రామంలో జరగబోయే శ్రీ శ్రీ మహాగణపతి, పోతురాజు గంగమ్మ శిఖర కలశ ప్రతిష్టా మహోత్సవంకు ఆహ్వానించారు.

## నగదు ప్రోత్సాహ బహుమతులు



బాపట్ల రూరల్, మేజర్‌న్యూస్: బాపట్ల మండలం వెదుళ్ళపల్లి శ్రీ శంకర విద్యాలయంలో వేద పాఠశాల విద్యార్థులకు నగదు ప్రోత్సాహక బహుమతులు వేద పాఠశాలలో ప్రతి సంవత్సరము ఉత్తమంగా వేద పారాయణంలో ప్రతిభ కనబరిచిన చిరంజీవి చికుల హర్షవర్ధన్ శర్మ, మణుగూరు రాఘవేంద్ర శర్మలకు ఆదివారం పదివేల రూపాయలు దాతలు తగిరిస తులసీ కృష్ణ పవన్ (ఎన్ ఆర్ఐ) విద్యా ర్థులకు అందజేశారు. కార్యక్రమంలో గూడ బట్టు, కొలను మోహన్, పూసపాటి శ్రీకాంత్, శ్రీ శంకర్ విద్యాలయ పాలకవర్గ సభ్యులు, అధ్యాపకులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొన్నారు.

## దేవాలయానికి తరలి వెళుతున్న యాదవ సంఘీయులు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: శ్రావణ మాస పర్వదినాలను పురస్కరించుకొని మండల కేంద్రమైన భట్టిప్రోలు లో ఆదివారం యాదవ సంఘీయుల ఆధ్వర్యంలో, గ్రామ దేవత శ్రీ దండీ పార్వతి అమ్మవారి దేవస్థానంకు పలువురు తరలి వెళ్లారు.ఉదయం 10 గంటల నుం డి కుటుంబ సభ్యుల సమేతంగా పూజా సామాగ్రిని చేతబట్టి,మేళ తాళాలతో ఊరేగింపుగా అమ్మవారి కోవెలకు వెళ్లి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కుబడులు తీర్చుకున్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం పెద్దలు యువత,పిల్లలు,మహిళలు పాల్గొన్నారు.



# ఎగ్జిబిషన్‌ను ప్రారంభించిన దామచర్ల, రియాజ్

ఒంగోలు, మేజర్‌న్యూస్ : నగరంలోని మంగమ్మ కాలేజ్ గ్రౌండ్ నందు హ్యాండ్లూమ్ ఫన్ పేర్ పేరుతో ఏర్పాటు చేసిన ఎగ్జిబెషన్‌ను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్దన్, జనసేన జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్‌లు ప్రారంభించారు. ఈ సందర్బంగా జనార్దన్ మాట్లాడుతూ ఒంగోలు నగరంలో మొట్టమొదటి అండర్ వాటర్, టెన్నల్, జలకన్య, పక్షులతో ఏర్పాటుచేయడం జరిగిందని, ప్రతిఒక్కరు రాబోవు రెండు నెలలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాల్సిందిగా కోరారు. దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.





# ఉపాధి హామీ పనులువెంటనే ప్రారంభించాలి

## మంత్రి స్వామికి వ్యవసాయ కార్మిక సంఘం ప్రతినిధులు వినతి



ఒంగోలు, మేజర్‌న్యూస్: గత రెండు నెలలుగా ఆగిపోయిన ఉపాధి హామీ పనులను వెంటనే ప్రారం భించి గ్రామీణ పేదలను ఆదుకో వాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బృందం రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామికి అర్జీని అందజేశారు. ఆదివారం మంత్రిని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా నాయకులు కేజీ మస్తాన్, వి.మోజస్, కె.వెంకటేశ్వర్లు జిల్లాలో ఉపాధి హామీ పనులు ఆగిపోయినందున పేదలు తీవ్రంగా ఇబ్బంది పడుతున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఉపాధి హామీ పనిలో గతంలో పనిముట్లు ఇచ్చే వారిని, పే స్లిప్పులు, మెడికల్ కిట్లు, ప్రథమ చికిత్స పెట్టెలు, మజ్జిగ, మంచినీళ్లు లాంటి కనీస సౌక ర్యాలు కల్పించే వారిని వాటిని పున రుద్ధరించాలని వారు కోరారు. పెరుగుతున్న ధరలకు అనుగుణం గా కనీస వేతనం 600కి, పని దినాలు ఏడాదికి 200 రోజులకు పెంచాలని వారు కోరారు.

పేదరిక నిర్మూలనకు, పేదల చేతుల్లో కొనుగోలు శక్తి పెరగడానికి, దేశ ఆర్థిక సంక్షోభం నివారణకు ఉపాధి హామీ పథకానికి కేంద్ర బడ్జెట్లో రెండు లక్షల కోట్లు ఏడాదికి కేటాయించాలని మేధావులు చెబుతున్న విషయాన్ని కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లాలని వారు కోరారు. వ్యవసాయ రంగంలో వస్తున్న మార్పులతో గ్రామీణ ప్రాంతాల్లో పనులు దొరకక పట్టణాలకు వలస పెరిగిందని దీనిని దృష్టిలో ఉంచుకొని పట్టణాల్లో ఉన్న శివారు ప్రాంతాల్లోని పేదలకు పట్టణ ఉపాధి హామీ పథకాన్ని ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. అక్రమ పద్ధతులను సరిచేసేందుకే తాత్కాలికంగా పనులు ఆపాల్సి వచ్చిందని ఆయన అన్నారు. సోమవారం నుండి విస్తృతంగా పనులు కల్పిస్తామని, ఆగస్టు 23వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా ఒకే రోజు గ్రామ సభలు నిర్వహించి ఏడాది పాటు చేసే పనులు నిర్ణయిస్తామని తెలిపారు.

# హాని జ్యూస్‌హౌస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే దామచర్ల



ఒంగోలు, మేజర్‌న్యూస్: నగరంలోని ఈస్ట్ కేబీజి ఎదురుగా నెలకొల్పిన హనీ జ్యూస్‌హౌస్‌ను ఒంగోలు శాసనసభ్యులు దామచర్ల జనార్ధన్ ప్రారంభించారు. ముందుగా నిర్వహకులు శ్రీపతి సతీష్ దామచర్లకు సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు చుండూరి రంగారావు, మాజీ కౌన్సిలర్ తోటకూర వెంకట్రావు, ప్రముఖ న్యాయవాది శ్రీపతి ప్రకాశం, అయ్యవార్లు, రాజ్ కుమార్, కాలె వెంకటసుబ్బయ్య, డాక్టర్ గుమ్మల నరసింహారావు,టిడిపి నాయకులు మదన్, జై చిత్ర, కంకణాల వెంకట్రావు, డాక్టర్ శ్రీపతి సురేష్, డాక్టర్ నావూరి రాంబాబు, డాక్టర్ శ్రీపతి విజయ వాణి, పిడిఎస్‌యు రాష్ట్ర అధ్యక్షులు రాజశేఖర్, ఎన్ఎస్‌యుఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు బాలచంద్రుడు నాయక్, విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు రాయపాటి జగదీష్, అంజయ్య, సూర్య రిపోర్టర్ కోటయ్య, విశాలాంధ్ర నాగేశ్వరరావు, ఆంధ్ర ప్రభ అంక రాజు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ ప్రతినిధులు, పోలయ్య, గుర్రాల కమలాకర్, సామాజికవేత్తలు తదితరులు పాల్గొన్నారు.

# పటిష్ట చట్టాలతో అత్యాచారాలకు అడ్డుకట్ట వేయాలి

## కంకణాల రమాదేవి



ఒంగోలు, మేజర్‌న్యూస్: నిత్యం మహిళలు చిన్నారు లపై జరుగుతున్న అకృత్యాలను అరికట్టేందుకు కఠిన చట్టాలు చేసి పటిష్టంగా అమలు చేస్తేనే అడ్డుకో గల మని ఐద్వా జిల్లా కార్యదర్శ కంకణాల రమాదేవి అన్నారు. కోల్కతాలో ట్రైనీ డాక్టర్ పై అమానుషంగా సామూహిక అత్యాచారం చేసి హత్యచేసిన నింది తుల ను కఠినంగా శిక్షించాలని ఒంగోలు లోని రిమ్స్ వద్ద జూనియర్ డాక్టర్లు చేస్తున్న ఉద్యమానికి అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా)గా మద్దతు తెలు పారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహి ళలకు రక్షణ కల్పించుటలో పాలకులు విఫలమయ్యారని ఆమె అన్నారు. గుడిలో బడిలో ప్రజా సేవ లో ఏ ప్రదేశంలోనూ రక్షణ లేని స్థితి ఏర్పడిందని ఆవే దన వ్యక్తం చేశారు. ఇటువంటి ఘటనలు జరిగి నప్పు డు ప్రభుత్వాలు హడావుడి చేయటం తప్ప వాటి నివారణకు తగిన చర్యలు చేపట్టకపోవడం వల్లనే ఇవి పెరుగుతున్నాయని అన్నారు. నిర్భయ ఘటన జరిగిన సందర్భంలో కేంద్ర ప్రభుత్వం వేసిన వర్మ కమిషన్ ఇటువంటి అకృత్యాలు పెరగటానికి కారణాలను తెలి పిందని అన్నారు. ఆ నివేదికను పరిశీలించి మద్యం, మత్తు పదార్థాలు నిషేధించడానికి ప్రభుత్వాలు తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.

సెల్ ఫోన్‌లో వస్తున్న ఫోర్ను విడియోస్‌ని నిషేధించాలని దోషులకు కఠిన శిక్షలు పడేలా చట్టాలు ఉండాలని ఫాస్ట్ ట్రాక్ కోర్టు లు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. దోషులకు శిక్ష వేయడంలో రాజకీయ ప్రమేయం నివారించాలని బెంగాల్ ప్రభుత్వం దోషులకు అండగా నిలబడటం సిగ్గుచేటున్నారు. ఈ దుర్ఘటన జరిగిన కాలేజీ ప్రిన్సి పాల్‌ని అరెస్టు చేయా ల్సింది పోయి మరొక కాలేజీకి బదిలీ చేయడం విచారకరమని అన్నారు. పౌర సమాజం కూడా ప్రభుత్వాలపై ఒత్తిడి తెచ్చేందుకు కృషి చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐద్వా నగర కార్యదర్శి గంగవరపు ఆదిలక్ష్మి నగరనా యకురాలు కె రాజేశ్వరి తదితరులు పాల్గొన్నారు

# తెలుగు రాష్ట్రాల్లో రాఖీ సందడి

మొదటి పేజీ తరువాయి



విశేషమైన ఫలితాలు కలుగుతాయని, సంవత్సరం అంతా విష్ణుమూర్తి అనుగ్రహం లభిస్తుందని పండితులు చెబుతున్నారు. ఇక్కడ మరో వాదనను కూడా పలువురు పండితులు వినిపిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నం 1.33 గంటల వరకు భద్రకాలం ఉంటుంది. కానీ, చంద్రుడు మకరరాశిలో ఉండటం వల్ల భద్రకాల నివాసం పాతాళంలో ఉంటుంది. కావున భూమ్మీద ఏ శుభకార్యముపైనా భద్రకాల ప్రభావం ఉండదని చెబుతున్నారు. అందుచేత రక్షాబంధన్ పండుగను సోమవారం రోజంతా జరుపుకోవచ్చని కొందరు పండితులు చెబుతున్నారు. రాహుకాలంలో మాత్రమే రాఖీ కట్టవద్దని సూచిస్తున్నారు.

# ఎస్సీ వర్గీకరణను అడ్డుకోవాలి



మొదటి పేజీ తరువాయి

ధ్వజమెత్తారు. దళితులను రాజకీయంగా ఎదగనికుండా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ వారసులగా రాజకీయంగా ముందుకు పోనీకుండా మాల మాదిగల మధ్య చిచ్చు పెట్టారన్నారు. ఈ వర్గీకరణను ఆపడానికి మా ప్రాణాలు ప్రాణంగా పెట్టైనా సరే సుప్రీంకోర్టులో రివ్యూ పిటిషన్‌ల ద్వారా మేము సాధించుకుంటామని, రాజ్యాంగం ప్రకారం వర్గీకరణ చేయడానికి వీలులేదని ఆర్టికల్ 341 చెప్తుందని సూచించారు. ఈ ఉద్యమాన్ని ప్రకాశం జిల్లా నుండే ప్రారంభించినట్లు తెలియజేశారు.

# జిల్లాలో ఎస్ఐలు బదిలీలు

మొదటి పేజీ తరువాయి

పిఎస్‌కు బదిలీ, పి.చౌడయ్య యర్రగొండపాలెం పిఎస్‌కు బదిలీ, పొన్నలూరు ఎస్ఐగా జీ. గిరిబాబు బదిలీ, కొండేపి ఎస్ఐగా ఎస్.సుమన్ బదిలీ, బేస్తవారిపేటకు ఎస్ఐగా ఎస్.వి రవీంద్రరెడ్డి, రాచర్లకు ఎస్ఐగా పి. కోటేశ్వరరావు బదిలీ అయ్యారు.

# నారాచి హత్య కేసులో బాధితురాలికి రూ.8.25లక్షల రిలీఫ్ మంజూరు : నీలం

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు -పెళ్ళూరు హైవే శివారు నారాచి రెస్టారెంట్లో హత్యకు గురైన దళితుడు మొలతోటి వెంకట్రావు భార్య మాధవికి జిల్లా కలెక్టర్ తమీం అన్సారియా 8 లక్షల 25 వేల రూపాయలు రిలీఫ్ మంజూరు చేశారు. మాధవికి రిలీఫ్ మంజూరు చేస్తూ జిల్లా కలెక్టర్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. డబ్బు, అధికారం, పోలీసు కూడబలుక్కుని నిజాలు సమాధి చేయాలనుకున్న మొలతోటి వెంకటరావు హత్య కేసు అనేక మలుపులు తిరిగింది.

2023 సంవత్సరం ఆగస్టు రెండు రాత్రి బాపట్లకు చెందిన సుభానీ, నాగులుప్పలపాడు మండలం చదలవాడ సమీపంలోని కేశినేని వారి పాలెం గ్రామ మాల కులస్తుడు మొలతోటి వెంకట్రావులను దొంగతనానికి వచ్చారని అనుమానించి నారాచి రెస్టారెంట్ సిబ్బంది కర్రలు, పైపులతో తీవ్రంగా కొట్టారు. ఈ దాడిలో సుభాని తీవ్రంగా గాయపడగా, వెంకట్రావు అక్కడికక్కడే మరణించాడు. తీవ్రంగా గాయపడిన సుభానీని ఒంగోలు రిమ్స్ లో చేర్చి, వెంకట్రావు శవాన్ని చిల్లపొదల్లో పారవేశారు. సమాచారం తెలుసుకున్న పోలీసులు వెంకట్రావు శవాన్ని పరిశీలించి, మొదట వెంకటరావు మరణాన్ని అనుమానాస్పద మృతిగా నమోదు చేశారు. నాగులుప్పలపాడు తహసిల్దార్ కార్యాలయం నుండి రిలీఫ్ రికమండేషన్ ఫైల్ త్వరగా వచ్చేలా నాగేంద్ర రెవెన్యూ అధికారులతో ఎప్పటికప్పుడు మాట్లాడుతూ వచ్చారు.

ఈ క్రమంలో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా హతుడు మొలతోటి వెంకట్రావు భార్య మాధవికి 8.25 లక్షల రూపాయల రిలీఫ్ మంజూరు చేశారు. వెంకట్రావు కుమారుడికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని నాగేంద్ర జిల్లా కలెక్టర్‌ను డిమాండ్ చేశారు. తన భర్త హత్యకు గురై మరణించిన విషయం ప్రభుత్వం కానీ పోలీసులు కానీ తనకు చెప్పలేదని, నాగేంద్ర సార్ వల్లే తన భర్త హత్య కేసులో తమకు న్యాయం జరిగిందని మొలతోటి మాధవి నాగేంద్రకు కృతజ్ఞతలు తెలిపారు.

# పోలీస్ శాఖ ఎస్.బి విభాగం కళ్ళు చెవులు లాంటిది: ఎస్పీ

బాపట్ల, మేజర్‌న్యూస్: బాపట్ల జిల్లా పోలీస్ శాఖ సమర్థవంతంగా విధులు నిర్వహించేందుకు, అసాంఘిక కార్యకలాపాలు కట్టడి చేయడానికి ముందస్తు సమాచారం సేకరించడం కీలకమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. ఎస్పీ జిల్లా ఎస్.బి విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ అధికారులు, సిబ్బందితో ఆదివారం జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించినారు. ఏస్.బి విభాగంలో విధులు నిర్వహించే పోలీస్ సిబ్బంది నిర్వహించవలసిన విధులు, వ్యవహరించవలసిన తీరు తదితర విషయాల గురించి సమీక్షించి తగిన సూచనలు చేశారు. ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ శాఖలో ఎస్.బి విభాగం అత్యంత కీలకం. పోలీస్ శాఖకు కళ్లు చెవులు లాంటిది. ముందస్తుగా వేగవంతంగా సమాచారం అందించడం ద్వారా అనేక నేరాలను అదుపు చేయవచ్చు. నిత్యం ప్రజలతో మమేకమై జిల్లా





లో జరుగుతున్న సమాచారాన్ని ముందస్తుగా సేకరించాలన్నారు. ఏవైనా శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ఘటనలు చోటుచేసుకునే అవకాశం వుంటే త్వరితగతిన ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు. గంజాయి వంటి మాదకద్రవ్యాల అమ్మకం, వినియోగం వంటి వాటి మీద ప్రత్యేకంగా నిఘా ఉంచాలన్నారు. జిల్లాలో ఎక్కడైనా పేకాట, కోడిపందాలు వంటి ఇతర అసాంఘిక కార్యకలాపాలు గురించిన ముందస్తు సమాచారం ఉన్నతాధికారులకు అందించాలన్నారు. ప్రతి ఒక్కరూ నిబద్ధతతో అంకితభావంతో విధులు నిర్వహించాల న్నారు. విధులలో నిర్లక్ష్య వైఖరి ప్రదర్శించిన, నిగూఢ రహస్య సమాచారం సేకరించడంలో అలసత్వం వహించిన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. జిల్లాలో మాదకద్రవ్యాలు, అసాంఘిక కార్యకలాపాలు వంటి వాటి మీద నిఘా ఉంచడం జరిగిందన్నారు. ప్రజలు కూడా సహకరించి వారి ప్రాంతాల్లో ఏవైనా శాంతి భద్రతలకు విఘాతం కలిగించే కార్యక్రమాలు జరుగుతుంటే వెంటనే స్థానిక పోలీస్ స్టేషన్‌లో గానీ లేదా 100/112 నెంబర్‌కి ఫోన్ చేసి సమాచారం అందించాల ని, సమాచారం అందించిన వారి వివరాలు అత్యంత గోప్యంగా ఉంచుతామని ఎస్పీ తెలిపారు. ఈ సమా వేశంలో ఎస్పీ తో పాటు ఏస్.బి ఇంచార్జ్ సిఐ బాలము రళీకృష్ణ, జిల్లా ఏస్.బి అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## పవిత్రను ఆశీర్వదించిన దారపనేని

పామూరు, మేజర్‌న్యూస్: తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన దారపనేని రాజేంద్ర, అన్నపూర్ణమ్మల కుమార్తె పవిత్ర వివాహ మహోత్సవం సందర్భంగా కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఆదివారం రాత్రి పీసీ పల్లి మండలం చిరుకూరివారి పల్లె గ్రామానికి చెందిన చిరుకూరి వెంకటేశ్వర్లు, వెంగమ్మ కుమారుడు శ్రీనివాస్‌తో వివాహం సందర్భంగా ఆదివారం మధ్యాహ్నం దారపనేని చంద్రశేఖర్ నూతన వధువుకు అక్షింతలతో ఆశీర్వదించి, వివాహ శుభాకాంక్షలు తెలిపారు. దారపనేని జనార్ధన్ రావు అండ్ బ్రదర్స్, దారపనేని చిన్న చెన్నయ్య, పచ్చావా వెంగయ్య, గడ్డం వెంకటరత్నం, తిరివీధి కేశవరావు, తూర్పు కోడిగుడ్లపాడు మాజీ ఎంపీటీసీ చెనికల పెదమాల కొండయ్య అండ్ బ్రదర్స్, నూతంగి నారాయణ, నరసింహారావు, మానం మల్లికా



ర్జునరావు, దేవరింటి కుటుంబ సభ్యులు కిష్టమూర్తి, మిరియం సుబ్బరాయుడు (ఎమ్మెస్సార్ చౌదరి), దారపనేని వారి కుటుంబ సభ్యులు, తిరివీధీ వారి కుటుంబ సభ్యులు భారీ సంఖ్యలో పాల్గొని నూతన వధువు పవిత్రను అక్షింతలతో ఆశీర్వదించి నూతన వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## శ్రీనారాయణస్వామి దేవస్థానంలో విశేషపూజలు

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: ప్రసిద్ధిగాంచిన ప్రముఖ పుణ్యక్షేత్రమైన మిట్టపాలెం నారాయణస్వామి దేవస్థానం నందు ఆదివారం విశేషపూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం స్వామివారికి పంచామృత అభిషేకం పూజలు నిర్వహించి అనంతరం స్వామివారిని ఇతర దేవతామూర్తులను పట్టువస్త్రాలు పూలమాలలతో విశేషాలంకరణ చేసి పూజలను దేవస్థానం అర్చకులు యం.సత్యనారాయణశర్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం దేవస్థానం ఆవరణలోని గోశాలవద్ద గోమాతను పూజించి గోపూజా కార్యక్రమం నిర్వహించారు.తదుపరి దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులతో కలిసి స్వామివారికి మహానైవేద్యం మేళతాళాలు భక్తుల నారాయణ నామస్మరణతో ప్రదక్షిణలు నిర్వహించి స్వామివారికి మహానైవేద్యం సమర్పించి పూజలు చేసి కర్పూరహారతులు ఇచ్చి అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం దేవస్థానం ఆధ్వర్యంలో భక్తులకు భోజనవితరణ కార్యక్రమం ప్రార



ంభించి అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాల్లో దేవస్థానం కార్యనిర్వాహణాధికారి గిరిరాజు నరసింహ బాబు, వ్యవస్థాపక చైర్మన్ కొమ్మినేని చిన ఆది నారాయణ, ట్రస్టుబోర్డు మాజీసభ్యులు జిలకర అంజలీదేవి నారాయణమూర్తి, స్థానికులు కె.వెంకట రావు, మిట్టపాలెం గ్రామానికి చెంది అమెరికాలో ఉం టున్న కె.రమణయ్య రమాదేవి దంపతులు కుటుంబ సభ్యులు, పలువురు భక్తులు పాల్గొన్నారు.

## ఘనంగా నాగభైరవ పురస్కార ప్రదానోత్సవం

ఒంగోలు, మేజర్‌న్యూస్: డాక్టర్ నాగభైరవ కోటేశ్వరరావు పేర ప్రతి సంవత్సరం చేస్తున్నట్లే ఈ సంవత్సరం కూడా నాగభైరవ సాహిత్య పీఠం పురస్కారాలను ముఖ్య అతిథుల చేతుల మీదగా ప్రదానం చేశారు. ఈ సభకు డా.నాగభైరవ ఆదినారాయణ అధ్యక్షత వహించారు. (ఆగస్టు 18వ తేదీ) ఆదివారం ఉదయం 10 గంటలకు ఒంగోలు, మల్లయ్య లింగం భవన్లో జరిగిన పురస్కార ప్రదానోత్సవంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న శ్రీనల్లూరి వెంకటేశ్వర్లు (అన్న) మాట్లాడుతూ ప్రతి సంవత్సరం తుచ తప్పకుండా నాగభైరవ కోటేశ్వరరావు పేరిట పురస్కారాలను ప్రదానం చేయడం సముచితంగా ఉందని తెలియజేస్తూ, ఈపనిని మనస్ఫూర్తిగా చేస్తున్న ఆదినారాయణను అభినందించారు. మరొక అతిథిగా పాల్గొన్న శ్రీగుత్తికొండ సుబ్బారావు మాట్లాడుతూ చరిత్ర ప్రసిద్ధి గాంచిన కోటేశ్వరరావు పేరిట అమూల్యమైన పుస్తకాలకు పురస్కారాలను అందించడం ఎంతో బాగుందని పేర్కొన్నారు. తేళ్ళ అరుణ, కుర్రా



ప్రసాద్ బాబు నాగభైరవతో తమ పరిచయాన్ని వివరించారు. డాక్టర్ కందిమళ్ళ సాంబశివ రావు కళా పురస్కార గ్రహీత శ్రీ వై యస్ కృష్ణేశ్వరావు గురించి, డాక్టర్ భూసురపల్లి వెంకటేశ్వర్లు నాగభైరవ ఆత్మీయ పురస్కార గ్రహీత డాక్టర్ బీరం సుందరరావు గురించి, సాహిత్య పురస్కార గ్రహీతలు శ్రీఏనుగు నరసింహారెడ్డి (పూల పూలవాన),డాక్టర్ వూటికూరి ప్రసాద్ (మణిపూసలు) గురించి డాక్టర్ బీరం సుందరరావు విపులంగా చెప్పారు. ఒంగోలులోని కవులు, రచయితలు, కళాకారులు పాల్గొన్నారు. పురస్కార ప్రదానసభ ఘనంగా జరిగింది.

## 14వ రోజుకు చేరిన శ్రావణమాస పూజలు

భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: శ్రావణమాసం సందర్భంగా 14వ రోజు ఆదివారం పారాయణ కార్యక్రమం కొత్త రమేష్ బాబు-ధర్మపత్ని కృష్ణకుమారి దంపతుల గృహములో భక్తిశ్రద్ధలతో జరిగిందని శుక్ర వారోత్సవ కమిటీ ప్రధాన నిర్వాహకురాలు బూర్లె అరుణ కుమారి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అమ్మవారికి అభిషేకం ఎంత ప్రధానమైనదో అలాగే కుంకుమార్చన కూడా అంత విశేషమైనదన్నారు. కంచి కామాక్షమ్మ కి పూజించిన కుంకుమను తీసుకువెళ్లి అక్కడే ఉన్నా విరూపలక్ష్మి అమ్మవారికి అవిగ్రహానికి కుంకుమ రాశి తరువాత ఆ కుంకుమను మహిళలు పెట్టుకుంటే సర్వరోగ నివారణ మరియు సర్వ దోషాలు పోతాయని మహనీయులు తెలియజేస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బూర్లె హేమ,కొత్త సాయి లక్ష్మి మణిదీపిక, సిహెచ్ పద్మావతి, నాగ వెంకట రమ్య, మాటూరు గృహ





లక్ష్మి,ఆత్మూరి లక్ష్మీ సునీత, మానేపల్లి గాయత్రి,యండూరి సూర్య ప్రభ,కాళంగి హేమలత, బూర్లె ధనలక్ష్మి మరియు కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

## వరి నారు నీటి కోసం నోరు తెరుస్తుంది?

- పేద ప్రజలకు నీరు అందించి అపర భగీరథుడు గా నిలిచిన వర్మ
- అన్నార్తులకి ఆకలి తీర్చిన సేవేంద్రుడిగా
- నాడు హెూదా లేకుండా ఎన్నో ప్రజా కార్యక్రమాలు.. నేడు అధికార హెూదాతో అబివృద్ధికి శ్రీకారం
- రైతన్నల కష్టం కళ్లారా చూసి కాల్వల పై కన్నెర్ర
- అధికారులసమక్షంలో రైతన్నల ఆర్తనాదాలు కి పరిష్కారం కోసం అన్వేషణ



పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: గత పాలకుల పాలన నాటి, నేటి రైతులకు శాపలుగా మారాయి. సంక్షేమ కార్యక్రమాలు పేరుతో గాదె కింద పందికొక్కులు ఏ సీ గదుల్లో ఉండి పాలన మరచారు అనేది పూర్తిగా బహిర్గతం అయ్యింది. రైతే రాజు అనేది మాత్రం గత పాలకులు కాగితాలకే పరిమితం చేశారు. మౌలిక వసతులు కల్పనలో పూర్తిగా విఫలం చెంది ప్రజాగ్రహానికి గురి అయి కని విని ఎరుగని రీతిలో ఓటమి చవి చూసారు. రైతన్నలకి అవసరం అయిన కాల్వల పూడిక తీయక పోవటం వల్ల చివరి భూములకు నీరు అందక పోసిన నారు నీరు కోసం నోరు తెరుస్తుంది. గుక్కెడు నీటి కోసం గుటకలు వేస్తూ ఎదురు చూస్తోంది. ఎక్కడిక్కడ కట్టలు కొట్టటం, కాల్వ భూములు పూడ్చి ఆక్రమించుకోవటం వెరసి చివరి భూములకు నీరు లేని వైనం.పాలన మారింది, గాడి తప్పిన వ్యవస్థ గాడిలో పెట్టటానికి ఎన్నో అడ్డంకులు అన్నిటిని అర్ధం చేసుకోవడానికి సమయం. తీరా రైతన్నలు తమ పంట భూములు ఎండుతున్నాయి మహా ప్రభో అంటూ స్థానిక శాసనసభ్యుని ఆశ్రయించారు. నీరు అందిద్దాం అని అధికారులతో మాట్లాడగా చేద్దాం, చూద్దాం అనటం తో ఏదో మతలబు ఉన్నట్లు గ్రహించారు వర్మ గారు.సమస్య ఏదైనా రైతులకు నీరు అందించాలి అనే సంకల్పం తో పనులు పక్కన పెట్టి నీటి పారుదల అధికారులని వెంట పెట్టుకొని చరిత్ర లో ఏ శాసన సభ్యుడి చేయని పనికి శ్రీకారంచుట్టారు. శనివారం మొత్తం నీటి కాలువలు పరిశీలించి అవాక్కు అయ్యారు. గత పాలనలో రైతుల నోట్లో మట్టి కొట్టారు అనేది స్పష్టంగా అర్ధం చేసుకున్నారు. అసలు కాలువ మూలనికి వెళ్లి చూడగా ఆరామండ ఛానెల్ ఎక్కడ చూసినా దొంగ తూములు, కల్వర్టు లు దర్శనమివ్వటం ఆయనకి ఆశ్చర్యం కి గురిచేసింది. గతంలో కలాసులు కాల్వల పై ఎటువంటి తూములు చట్టవ్యతిరేకంగా వేయకుండా పకడ్బందీగా వ్యహరించేవారు. ఇప్పుడు కలాసులు అంటే కొత్తగా ఉంది పదం అని ఈ తరం రైతులు అనే పరిస్థితి కు విచ్చింది. అంటే వారి పని తీరు కు ఈ సంఘటనలు దర్పణం పడుతున్నాయి. పేరుకే ఉద్యోగం చేస్తూ తమకేమీ తెలియదన్నట్లు షికార్లు కి అలవాటు పడి ఉద్యోగం గాలికి వదిలేశారు అనేది నిన్నటి పరిశీలనలో తేలింది. అసలు కాల్వల పై ఎన్ని తూముకు ఉండాలి, కల్వర్ట్5లు ఎన్ని ఉండాలి తనకు నివేదిక ఇవ్వాలి ని సదరు శాఖ అధికారులని శాసన సభ్యులు అడిగినట్లు సమాచారం. రైతులకు నీరు అందించాలి అనే ఉద్దేశ్యం తో ఇద్దరి శాసన సభ్యులతో కూడా భేటి అయినట్లు సమాచారం. సాధ్యమైనంత వరకు ఇప్పటికి నీటిని అందిస్తామని వారు కూడా సుముఖత వ్యక్తం చేసినట్లు సమాచారం. కానీ రాబోయే రోజుల్లో కాల్వకట్టలు ఆక్రమణ కు చెక్ పెట్టి కాల్వల మరమ్మత్తులు చేయించి కాల్వల కట్టలు పటిష్టం చేయటానికి ప్రణాళిక సిద్ధం చేయాలి అని కూడా ఆలోచనలో ప్రభు6ఉంది. అయితే కాల్వ కట్టలు కొట్టే వెధవలని చట్టపరంగా సిక్షించి రైతన్నలకి మేలు చేసే ప్రభుత్వం గా పేరు తెచ్చుకోవాలి అని ప్రజలు, రైతన్నలు స్థానిక శాసనసభ్యునికి సూచిస్తున్నారు. ఏది ఏమైనా పదవి అలంకరించిన అనతి కాలం లోనే రైతుల సమస్య తన సమస్యగా భావించి ఆయన చేసిన కృషికి నియోజకవర్గ ప్రజలు అభినందనలు తెలువుతున్నారు.

# మోడల్ స్కూల్ సమస్యల పరిష్కారానికి కృషి :ఎమ్మెల్యే మాలకొండయ్య

చీరాల, మేజర్‌న్యూస్: గతంలో పరిపాలన సరిలేక ఏపీ మోడల్ స్కూల్‌లో అనేక సమస్యలు పేరుకుపోయాయని వీటన్నిటినీ పరిష్కరించేలా పాఠశాలలో ఉన్న సమస్యలను తన దృష్టికి తీసుకురావాలని చీరాల ఏపీ మోడల్ స్కూల్ నూతనంగా ఎన్నికైన ఎస్ఎంసి కమిటీ చైర్మన్ దగ్గుబాటి రాంబాబు ను ఉద్దేశించి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య అన్నారు. ఆదివారం గుమ్మడి ఏసురత్నం మార్గ దర్శకత్వంలో ఎస్ఎంసి కమిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన దగ్గుబాటి రాంబాబు శాసన సభ్యులు మాలకొండయ్యను గౌరవ పూర్వకంగా కలసి పుష్పగుచ్చం, శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాలకొండయ్య మాట్లాడుతూ ప్రజలు నాయకుడిగా అవకాశం ఇచ్చింది పని చేసేందుకేనని మోడల్ స్కూల్లో పేరుకుపోయిన సమస్యలపై దృష్టి పెట్టి పని చెయ్యాలని అన్నారు. మోడల్ స్కూల్‌లో చదివే పిల్లలు దాదాపుగా బడుగు బలహీన వర్గాల పిల్లలే అని వారికి అన్ని సౌకర్యాలు అందేలా చూడాలని సూచించారు. మోడల్ స్కూల్ ఎస్ఎంసి చైర్మన్ దగ్గుబాటి రాంబాబు మాట్లాడుతూ పెద్దలు గుమ్మడి ఏసురత్నం మార్గదర్శకత్వంలో శాసన సభ్యులు మాలకొండయ్య ఆశీస్సులతో మోడల్ స్కూల్ లో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఇప్పటికే స్కూల్‌లో ఉన్న మంచినీటి సమస్య ఎమ్మెల్యే మాలకొండయ్య దృష్టికి తీసుకెళ్లగా తక్షణమే పరిష్కరిద్దమని హామీ ఇచ్చారని అన్నారు. స్కూల్లో ఉన్న సమస్యలపై దృష్టి పెట్టి పని చెయ్యాలని శాసన సభ్యులు మాలకొండయ్య ఆదేశించారని



ఆయన ఆశీస్సులతో మోడల్ స్కూల్ అభివృద్ధికి కృషి చేస్తామని అన్నారు. టీడీపి సీనియర్ నాయకులు గుమ్మడి ఏసురత్నం మాట్లాడుతూ నూతన చైర్మన్‌గా అవకాశం కల్పించిన విద్యార్థుల తల్లిదండ్రుల నమ్మకం నిలబెట్టే విధంగా స్కూల్‌ను అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చెయ్యాలని శాసనసభ్యులు మాలకొండయ్య ఆశీస్సులు కష్టపడి పనిచేసే వారికి ఎప్పుడు వుంటాయని అన్నారు. స్కూల్ పేరెంట్స్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని స్కూల్‌కి మంచి చేసి మంచిపేరు రాంబాబు తెచ్చుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఎం.సి వైస్ చైర్మన్ మహమ్మద్ షాహిన్ బీ, ఎస్ఎంసి సభ్యుడు పి.ఆనంద్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఎస్సీ కాలనీలో స్మశాన వాటికను నిర్మించాలి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండలంలో శనివారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మండల ప్రజలు ఎదుర్కొంటున్నటువంటి సాగుభూమి ఇళ్ల స్థలాలు స్మశాన స్థలాలు త్రాగునీరు సాగునీరు గ్రామా అంతర్గత రోడ్లు ఆర్ అండ్ బి లింకు రోడ్లు స్థానిక నివాస ప్రాంతాల అభివృద్ధితోపాటు మండలములో జరిగినటువంటి అభివృద్ధి ముసుగులో అవినీతిపై చర్చించి పరిష్కారం దిశగా ప్రభుత్వం శాసనసభ్యులు చొరవ చేయాలని మండల సిపిఎం పార్టీ నాయకులు బడుగు వెంకటేశ్వర్లు విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ప్రజా సమస్యలపై వినతి పత్రాన్ని అందించారు తీవ్రమైనటువంటి కరువు వలసలు నిరంతరం మండలాన్ని వెంటాడుతుందన్నారు. హాజీపురం చెరువు ఆక్రమణ నుండి కాపాడాలని దోమలేరు నుండి చెరువుకు నీళ్లు మళ్లించు సబ్ ఛానల్ ఏర్పాటు చేయాలని వంటకాలవలోని అభివృద్ధి చేసి సాగునీరుతో పాటు భూగర్భ జలాల అభివృద్ధికి తోడ్పాటు అందించాలని కోరారు. మండలంలో అదనపు పీహెచ్‌ఈని ఏర్పాటు చేసి ప్రజలకు మెరుగైన వైద్య సౌకర్యం అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని సంక్షేమ హాస్టల్లో అభివృద్ధి చేయాలని మండల కేంద్రంలో ఇంటర్మీడియట్ కళాశాల ఏర్పాటు చేయాలని కోరారు. కంభం కనిగిరి రహదారితో పాటు ఆర్ అండ్ బి రోడ్ల నుండి గ్రామాలకు పోవు లింకు రోడ్లను ఏర్పాటు అభివృద్ధి చేయాలని విజ్ఞప్తి చేశారు. అభివృద్ధి ముసుగులో గత ప్రభుత్వ కాలంలో పనులు చేయకుండానే ప్రభుత్వ నిధులు కాజేశారని ప్రతి గ్రామంలో రోడ్లు వేయకుండా బిల్లులు చేయించుకొని వ్యక్తుల జేబులు నింపుకున్నారని అవినీతిపై సమగ్ర విచారణ జరిపించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.




## బిజెపిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: భారతీయ జనతా పార్టీ మీద అనుచిత వ్యాఖ్యలు సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్న అనుమల వీడు గ్రామానికి చెందిన సంజయ్ మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలి అని,గిద్దలూరు అర్బన్ సీఐ సురేష్‌కి వినతి పత్రాన్ని బిజెపి నాయకులు అందచేశారు. గతంలో కూడా ఇదే వ్యక్తి పలుమార్లు పార్టీ మీద అనుచిత వ్యాఖ్యలు చేయడం జరిగింది. అప్పుడు పోలీస్ డిపార్ట్మెంట్ హెచ్చరించిన అతనిలో మార్పు రాలేదు. మరల, మరల పోస్టింగ్ పెడుతూ పార్టీ ప్రతిష్టకు భంగము కలుగుతుందని చర్యలు తీసుకోవాలి భారతీయ జనతా పార్టీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గిద్దలూరు పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు, జిల్లా ఏసిసి ప్రధాన కార్యదర్శి మట్టే మల్ల పుల్లయ్య, రూరల్ మండలం అధ్యక్షులు కె.తిరుపాల్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు ముప్పూరీ శ్రీనివాసులు, సీనియర్ నాయకులు మారుతి ప్రసాద్, పట్టణ బిజెవైఎం అధ్యక్షులు అలపాటి సాయి చరణ్, పట్టణ ఉపాధ్యక్షులు కొప్పరపు నాగేశ్వర రావు, పట్టణ జనరల్ సెక్రటరీ మునగనూరి రామకృష్ణ పాల్గొనడం జరిగింది.

## అమ్మకాలకు సిద్ధంగా రాఖీలు



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: ఈనెల 19 తేదీన రాఖీ పండుగ సందర్భంగా రాఖీలు అమ్మకాలకు సిద్ధంగా ఉన్నాయి. సోమవారం రాఖీ పండగ సందర్భంగా అన్నకు చెల్లెలు రాఖీ కట్టి అన్నా చెల్లెల బంధం ఈ రాఖీతో ఉంటుందని నమ్మకం కానీ వ్యాపారస్తులు దీనికి ఆసరాగా మార్కెట్లో ఉన్న రాఖీలను అధిక ధరలకు అమ్మకాలు చేపడుతున్నారు. వాళ్ళు చెప్పింది కొని తీసుకునే పరిస్థితి ఏర్పడిందని కొంతమంది అక్కా చెల్లెలు అంటున్నారు.




## మహిళలపై దాడులు నియంత్రించాలి

### ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బి.పద్మ

ఒంగోలు, మేజర్‌న్యూస్: 78 ఏళ్ల స్వాతంత్ర భారతంలో మహిళల మీద దాడులు, అత్యాచారాలు ను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలం చెందాయని, ఆ కోవలోనే కలకత్తాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో మౌమిత అను డాక్టర్ను అత్యంత కిరాతకంగా అత్యాచారం చేసి చంపేశారని, దీనికి కేంద్ర ప్రభుత్వం, పశ్చిమబెంగాల్ రాష్ట్ర ప్రభుత్వం బాధ్యత వహించి ప్రభుత్వాన్ని భర్తరఫ్ చేయాలని పద్మ డిమాండ్ చేశారు. వారం రోజుల కిందట బెంగాల్ కలకత్తాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో అత్యాచారానికి గురై, చంపి వేయబడిన మౌమితకి న్యాయం చేయాలని, అత్యాచారాలను ఖండిస్తూ ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం, ప్రగతిశీల మహిళా సంఘం ప్రకాశం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఒంగోలులోనే కొలాస్ హోటల్ వద్ద గల అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేశారు. ముఖ్యఅతిథిగా హాజరైన పద్మ మాట్లాడుతూ మహిళల రక్షణ కోసం అనేక చట్టాలు చేస్తున్నప్పటికీ అవి అమలు కావడం లేదన్నారు. పని ప్రదేశాల్లో భద్రత కల్పించాలని మహిళా సంఘాలు దశాబ్ద కాలంగా ఆందోళన చేస్తున్న ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదన్నారు. అన్ని రంగాల్లో మహిళలు ముందుకు పోతున్నప్పటికీ, వారి రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం చెబుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. పిడియస్‌యు రాష్ట్ర అధ్యక్షులు ఎల్.రాజశేఖర్ మాట్లాడుతూ కలకత్తా నగరంలో మోమిత అను మహిళా డాక్టర్‌పై అత్యాచారం చేసి చంపటం దుర్మార్గం అన్నారు. సంఘటన జరిగే వారం రోజులైనప్పటికీ నిందితులను అరెస్ట్ చేయడంలో ప్రభుత్వ విఫలం చెందాయని అన్నారు. ఈ ఘటన యావత్ దేశాన్ని ఆందోళన కలిగించిందని, దీనికి భారత వైద్య మండలి స్పందిస్తూ ప్రధాని నరేంద్ర మోడీకి లేఖ రాశారని, భారతీయ వైద్యుల్లో 60 శాతం మంది మహిళలే ఉన్నారని, వారికి రక్షణ కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం చెందుతున్నాయి అన్నారు. ఢిల్లీలో నిర్భయ హత్యాచారం తర్వాత అమలులోకి వచ్చిన నిర్భయ చట్టం పూర్తిగా నిర్వీరియం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం నాయకులు ఝాన్సీ, మంజుల, మహేశ్వరి, చిట్టిపాటి పద్మ, అమ్మాజీ, అరుణ, జూనియర్ డాక్టర్స్ సాహితి భాను, శ్రావణి, పిడియస్‌యు తరుణ్, శ్యామ్, బ్రహ్మయ్య, తదితరులు పాల్గొన్నారు

## ఎస్సై అంకమరావు బదిలీ



పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణ ఎస్సై అంకమరావు బదిలీ అయ్యారు. ఆదివారం జిల్లాలో 21 మంది ఎస్సైలను బదిలీ చేస్తూ జిల్లా ఎస్పీ దామోదర్ ఉత్తర్వులు ఇచ్చారు. అందులో భాగంగా దోర్నాల ఎస్సై అంకమరావు మార్కాపురం రూరల్‌కి బదిలీ అయ్యారు. ఈయన ఎన్నికల వేళ శాంతిభద్రతలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా తన వంతు పాత్రను పోషించారు. కాగా దోర్నాలకు ఇంకా ఎవరినీ నియమించలేదు.

## వివాహ వేడుకల్లో దద్దాల



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముప్పలపాడు పంచాయతీ రామాయపల్లిలో ముక్కు తిరుపతిరెడ్డి తిరుపతమ్మ కుమారుడు ముక్కు వెంకట కృష్ణారెడ్డి వెడ్స్ మౌనికల పెండ్లి కార్యక్రమంలో దద్దాల నారాయణ యాదవ్ పాల్గొని నూతన వరుడుని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గాయం బలరాం రెడ్డి, ఎస్సీ నాయకులు కటికల వెంకటరత్నం, వైసిపి నాయకులు గురు ప్రసాద్, ఆదినారాయణ రెడ్డి, శేఖర్, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ స్వర్ణ ఏడుకొండల రెడ్డి, వైసీపీ నాయకులు గొబ్బెల్ల శ్రీను, మాదాల శీను, మాదాల శివ, ముక్కు చెన్నారెడ్డి, ముక్కు తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇసుక జోలికి వెళితే తాటతీస్తా

### సింగరాయకొండ సిఐ హెచ్చరిక



జరుగమల్లి, మేజర్‌న్యూస్: మండలంలోని కే.బిట్రగుంట, చింతలపాలెం, జరుగుమల్లి, పాలేరు ఉండే సమీపంలో ఇక్కడ ఇసుక విచ్చలవిడిగా పగలు రాత్రి తేడా లేకుండా అందినంత దోచుకోవటం అడిగే అధికారులు లేకపోవడం ఇసుక ట్రాక్టర్ యజమాను మూడుపూలు ఆరు కాయలు సంపాదించుకోవడం ఇక్కడ ఆనవాయితీ. అయితే ఇక్కడ ఏ అధికారం ఉంటే అధికారులు, రాజకీయ నాయకులు పని చేసే పరిస్థితి నెలకొనడం సహజం అయితే కొత్త ప్రభుత్వం వచ్చి రెండు నెలలు అయింది. అయితే అప్పటినుంచి రాత్రిపూట ఇసుక అక్రమంగా బయటకు అమ్మకాలకు నిర్వహించేది. అయితే గత వారం రోజుల కిందట సింగరాయకొండకు సర్కిల్ పరిధిలో నూతనంగా సిఐ హజరత్ అయ్యా రావడంతో వచ్చిన వెంటనే ఎక్కడ ఏం జరుగుతుందో విచారించి వాటిని మార్గం ఏ విధంగా అరికట్టాలో ఆలోచించి మంచితనంగా ఇలా చేయకూడదు. పద్ధతులు మార్చుకోవాలి లేకపోతే ఇబ్బందులు పడతారని ఇటీవల గత మూడు రోజుల కిందట ఇసుక కాసులదాలకు కౌన్సిలింగ్ కూడా ఇవ్వడం సంఘటన తెలిసిందే. అయితే చెప్పినట్టుగా వినకపోతే సీఐ హజరతయ్యా కాస్త సీతయ్యగా మారే అవకాశాలు ఉన్నాయని ఇప్పుడే ఇసుక కాసుదారులకు గుండెల్లో రైలు పరిగెత్తుతున్నాయి.



## ఖాళీగా ఉన్న ఇంటిని లక్ష్యంగా చేసుకుని దొంగతనం

### రంగంలోకి దిగిన క్లూస్ టీమ్, డాగ్ స్క్వాడ్

చీరాల, మేజర్‌న్యూస్: చీరాల పేరాలలో ఓ ఇంట్లో పట్ట పగలు చోరీ జరిగింది. ఇంటికి వెనక వైపు ఉన్న తలుపులు పగులగొట్టి బీరువాలోని 13 సవర్లు బంగారంతో పాటు 20 వేల రూపాయల నగదును పట్టుకుపోయారు.ఇంటియజమాని పొత్తూరి నాగేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం పొత్తూరి నాగేశ్వరరావు తన భార్య సుశీలతో కలసి చిలకలూరిపేట కూతురు ఇంటికి రెండు రోజుల క్రితం వెళ్లాడు.పని మనిషి మొక్కలకు నీళు ళ పోసేందుకు వచ్చి ఇంటి బయట మొక్కలకు నీళ్లు పోస్తున్న సమయంలో ఇంటి వెనుక వైపు తలుపులు పగిలి ఉండటాన్ని గమనించి యజమానికి సమాచారం అందించింది. సంఘటనా స్థలానికి ఇంటి యజమాని పొత్తూరి నాగేశ్వర రావు వచ్చి చూసి పోలీసులకు సమాచారం అందించగా పోలీసులు సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని విచారణ చేపట్టారు. క్లూస్ టిమ్, డాగ్ స్క్వాడ్‌ను రంగంలోకి దింపి వివరాలు సేకరిస్తున్నారు.

## ప్రమాదవశాత్తు బావిలో పడి వ్యక్తి మృతి

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : మండలంలోని ఏల్చూరు గ్రామానికి చెందిన చల్ల వెంకటరెడ్డి ప్రమాదవశాత్తు బావిలో పడి మృతి చెందిన సంఘటన ఆదివారం జరిగింది పొలం పనుల నిమిత్తం పొలానికి వెళ్లి బావిలో జారిపడినట్లు బంధువులు తెలిపారు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## గ్రాప్లింగ్ జిల్లా స్థాయి క్రీడాకారులు ఎంపిక

దర్శి, మేజర్‌న్యూస్: గ్రాప్లింగ్ జిల్లా స్థాయి క్రీడాకారులు ఎంపిక ఆదివారం శ్రీ చైతన్య హైస్కూల్‌లో జరిగాయి. శ్రీ చైతన్య స్కూల్‌లో 9వ తరగతి చదువుచున్న కర్రీ జైసాయి హర్ష వర్ధన్ రెడ్డి 59 కేజీలు, పరుచూరి రాజేంద్ర సాయి 50 కేజీలు సబ్ జూనియర్ విభాగంలో 5వ తరగతి చదువు చున్న త్రినియా 23 కేజీలు, హర్షిణి 20 కేజీలు, జోషిత 25 కేజీలు, ద్వితీయ 25కేజీలు, మోక్షిక 20 కేజీలు, హేమంత్ రెడ్డి 35 కేజీలు గ్రాఫిలింగ్ జిల్లా స్థాయి కి ఎంపిక అయ్యారు.జాషువా, జిల్లా కార్యదర్శి పి. సురేష్ రెడ్డి క్రీడాకారులను ఎంపిక చేశారు. ఎంపిక అయిన క్రీడాకారులు ఈ నెల 25, 26 తేదిలలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలో పాల్గొంటారని తెలిపారు. క్రీడాకారులను కె.ఉదయ శ్రీ, ఉపాధ్యాయులు అభినందించారు.



## నూతన వధూవరులను ఆశీర్వదించిన పమిడి

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని త్రిపుర సుందరి పురంలో జరిగిన వివాహ వేడుకలలో టిడిపి నాయకులు పమిడి రమేష్ పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఆగ్రామానికి చెందిన దర్శి నియోజకవర్గం తెలుగు యువత కార్యదర్శి గుర్రం బాలకృష్ణ మేనకోడలు రేణుక, వెంకట రవి చంద్ర వివాహ వేడుకలలో పమిడి రమేష్ పాల్గొన్నారు. నూతన వధూవరులను పమిడి రమేష్‌తో పాటు దర్శి మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, దర్శి మున్సిపల్ రెండో వార్డు కౌన్సిలర్ విసి రెడ్డి, నియోజకవర్గం పరిధిలోని టిడిపి నాయకులు పాల్గొని ఆశీర్వదించారు.

# ప్రజలంతా శాంతియుత జీవనం సాగించాలన్నదే మానవత సంస్థలక్ష్యం

### - మానవతా సంస్థ నూతన కార్యవర్గ ప్రమాణం







పొదిలి, మేజర్ న్యూస్: ప్రజలంతా సుఖసంతోషాలతో జీవనం సాగించాలన్నదే మానవత స్వచ్ఛంద సేవా సంస్థ లక్ష్యమని ఆ సంస్థ వ్యవస్థాపకులు ఎస్ రామచంద్రారెడ్డి అన్నారు. ఆదివారం పొదిలిలోని వాసవి కళ్యాణ సదన్ లో జరిగిన మానవతా స్వచ్ఛంద సేవా సంస్థ ద్వితీయ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా మానవతా సంస్థ ద్వారా చేస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన వివరించారు. పొదిలి మానవతా సంస్థ అత్యధిక సభ్యులతో చేస్తున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమన్నారు. నూతన కమిటీ మరింత ఉత్సాహంతో సేవలను కొనసాగించాలని చెప్పారు. ఈ కార్యక్రమానికి మొదటి కమిటీ అధ్యక్షులు కల్లం వెంకట సుబ్బారెడ్డి అధ్యక్షత వహించారు. అనంతరం నూతన కమిటీల చేత వ్యవస్థాపకులు ఎన్ రామచంద్రారెడ్డి ప్రమాణ స్వీకారం చేయించారు. నూతన కమిటీ సభ్యులను ఘనంగా సన్మానించారు. చైర్మన్ గా మువ్వల పార్ధసారథి, వైస్-చైర్ పర్సన్ షైక్ నూర్జహాన్ బేగ్ ,కన్వీనర్ గా ,కల్లం వెంకట సుబ్బారెడ్డి ,జిల్లా కన్వీనర్, కాకునూరి యల్లమందారెడ్డి , ప్రెసిడెంట్ సామంతపూడి నాగేశ్వరరావు ,కార్యదర్శి గా బండి అశోక్ ,కోశాధికారిగా సోమిశెట్టి చిరంజీవి ,సంయుక్తకార్యదర్శి భూమా సుమంత్, గూడూరి వినోద్ వైద్యశాఖ ప్రతినిధి ,విద్యాశాఖ ప్రతినిది గా బి.వి.రెడ్డి ,మీడియా ప్రతినిది షేక్ బాజీ ,పర్యావరణ కమిటి మేడా నరశింహారావు ,అడ్మినిస్ట్రేటివ్ కమిటి కాటూరి వెంకటనారాయణ బాబు, డైరెక్టర్లుగా వెలిశెట్టి వెంకటేశ్వర్లు (శ్రావణి), ,గునుపూడి చెంచు సుబ్బారావు, యక్కలి శేషగిరిరావు,తానికొండ వెంకట్రావు, యర్రం వెంకటరెడ్డి యం. కరీముల్లా బేగ్, సోమిశెట్టి శ్రీదేవి వై. కిరణ్మయి శాంతి కమిటీసభ్యులు గా అప్పల వెంకట సత్యనారాయణ, బొగ్గవరపు శ్రీనివాసరావు, చిట్టెంశెట్టి వెంకట క్రిష్ణారావు , మణి , రావూరి శ్రీకాంత్ , యద్దు నగేష్ మామిడి వెంకటేశ్వర్లు, మేడా అనంత శ్రీనివాసరావు, చల్లా రాఘవ రెడ్డి,బెల్లంకొండ విజయలక్ష్మిలు ఎన్నికయ్యారు.

## 22 నుండి డిగ్రీ ఆన్‌లైన్ అడ్మిషన్స్ ప్రారంభం

ఒంగోలు, మేజర్‌న్యూస్: స్థానిక డియస్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ఆన్‌లైన్ అడ్మిషన్ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.డి.కళ్యాణి మాట్లాడుతూ ఆన్‌లైన్ అడ్మిషన్ ప్రక్రియ ఈ నెల 22వ తేది నుండి 24వ తేదీ వారుకు జరుగుతాయి అని ఒక్క ప్రకటనలో తెలియచేశారు. విద్యార్థినులు ఈ నెల 24వ తేది లోపు రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. వెనుక బడిన, పేద, మధ్య తరగతల విద్యార్థినుల, మిగతా స్కాలర్షిప్ విద్యార్థినులకు మొత్తం పూర్తిగా ఉచితంగా విద్య అందిస్తామని ఒక ప్రకటనలో తెలియజేశారు. కళాశాలలో రేపు ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 5 గంటల దాకా రిజిస్ట్రేషన్(ఈ నెల 22వ తేది నుండి 24వ తేదీ వారుకు జరుగుతాయి). విద్యార్థినులు 24వ తేదీ నుండి సహాయ కేంద్రం కూడా కళాశాల పని చేస్తది అని చెప్పారు. డిగ్రీలో చేరే ప్రతి విద్యార్థులు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ చేసుకోవాలి. మరిన్ని వివరాలకు సంప్రదించింది ఫోన్ 9490474225 విద్యార్థులు అందరు వారి చారవాణితో తప్పనిసరిగా రిజిస్ట్రేషన్, వెబ్ ఆప్షన్ 23 నుండి రిజిస్ట్రేషన్ చేసుకోవాలని, ఏమైనా తప్పులు ఉంటె సహాయ కేంద్రంకి వచ్చి సరి చేసుకో వలిసిందిగా ప్రకాశం నోడల్ అధికారి డా.డి.కళ్యాణి ఒక్క ప్రకటనలో తెలియచేశారు.

## ఆటో బోల్తా - 12 మందికి గాయలు

### ఇరువురు ఒంగోలుకు తరలింపు, ఒకరు మృతి

దర్శి, మేజర్‌న్యూస్: ఆటో బొల్తా పడి 11 మందికి గాయలు పాలు కాగా ఒకరు మృతి చెందిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. దర్శి మండలం జముకులదిన్నె నుంచి దొనకొండ మండలం తెల్లపాడుకి ఆటోలో 24 మంది కూలీలు వెళుతుండగా రామచంద్రపురం వద్ద అదుపుతప్పి ఆటో రెండు పల్టీలు కొట్టడంతో ఆటోలో ఉన్న ఇరవై నాలుగు మందిలో పన్నెండు మందికి గాయాలు అయ్యాయి. సుశీల, పార్వతి, రాజ్యలక్ష్మి, శ్రీ లక్ష్మి, నాగేంద్రం, గోవిందమ్మ, బాలమ్మ, అంజమ్మ, సునీత, పి.అంజమ్మ, మరియమ్మలకు గాయాలయ్యాయి. క్షత గాత్రులను పొదిలి, మర్రిపూడి 108 వాహనాలలో దర్శి ప్రభుత్వం వైద్యశాలకు తరలించారు. అంజమ్మ, నాగేంద్రం పరిస్థితి విషమంగా ఉండటంతో ఒంగోలు రిమ్స్‌కు తరలించారు. చికిత్స పొందుతూ నాగేంద్రం (30) మృతి చెందింది. కొత్త డ్రైవర్ కావటంతో గతుకులలో భయంతో అదుపుతప్పి బోల్తా పడిందని ఆటోలో ఉన్న కూలీలు చెబుతున్నారు. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





## అమెరికాలో మృతి చెందిన సాఫ్ట్ వేర్

- ఈత కొడుతూ తీవ్ర అస్వస్థత
- హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి
- కుటుంబ సభ్యులను పరామర్శించిన గొట్టిపాటి లక్ష్మి

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని ముండ్లమూరుకు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి దోద్దాల బుచ్చి బాబు (40) ఈత కొడుతూ మృతి చెందాడు.భారత్ కాల మన ప్రకారం శనివారం సాయంత్రం మృతి చెందాడు. బుచ్చిబాబు కాలిపోర్నియలో సాఫ్ట్ ఉద్యోగిగా పనిచేస్తున్నాడు. శనివారం సెలవు కావటంతో సరదాగా గడిపేందుకు సరస్సు వద్దకు అతని భార్య కిరణ్మయి, కుమారుడు ఆధ్వయేత్, అమెరికాలో నివసిస్తున్న ముండ్లమూరు గ్రామానికి చెందిన బేతపూడి వంశీ కృష్ణ కుటుంబ సభ్యులతో కలసి వెళ్లారు. కొలనులో తన కుమారుడితో కలసి ఈత కొట్టాడు. తన కుమారుడుని బయటకు పంపించి ఈత కొడుతూ అస్వస్థతకు గురి కావడంతో హాస్పిటల్‌కు తరలిస్తుండగా మార్గ మధ్యలో మృతి చెందాడు.

**బుచ్చిబాబు మృతికి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ప్రగాఢ సంతాపం........**

ముండ్లమూరుకు చెందిన సాఫ్ట్వేర్ ఉద్యోగి దద్దాల బుచ్చి బాబు అమెరిక లోని కాలిపోర్నియలో మృతి చెందాడు. అమెరికా నుండి భౌతిక కాయాన్ని స్వగ్రామానికి చేర్చేందుకు డాక్టర్గొట్టిపాటి లక్ష్మి చర్యలు చేపట్టారు. మండల కేంద్రమైన ముండ్లమూరు గ్రామానికి చెందిన దద్దాల కోటేశ్వరరావు కుమారుడు దద్దాల బుచ్చిబాబు బీచ్‌లో ప్రమాదవశాత్తు మృతి చెందాడు అతని మరణం వారి కుటుంబానికి తీరని లోటు అని డాక్టర్ లక్ష్మి సానుభూతి వ్యక్తం చేశారు. తండ్రి కోటేశ్వరరావు తో ఆదివారం సాయంత్రం డాక్టర్ లక్ష్మి ఫోన్ ద్వారా జరిగిన సంఘటనపై వివరాలు తెలుసుకున్నారు. వెంటనే బుచ్చిబాబు భౌతికకాయాన్ని ముండ్లమూరుకి తీసుకు వచ్చేందుకు ప్రభుత్వపరంగా తీసుకోవాల్సిన చర్యలపై ఆమె తక్షణం స్పందించారు. తెలుగుదేశం కుటుంబానికి చెందిన కోటేశ్వరావు కోటేశ్వరమ్మ కుటుంబంలో ఇలాంటి దురదృష్ట సంఘటన చోటుచేసుకో బాధాకరమని డాక్టర్ లక్ష్మి ఆవేదన వ్యక్తం చేశారు ఆమె కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఐటీ శాఖ మాత్యులు నారా లోకేష్ తో, పౌర విమానయాన శాఖ మంత్రి వర్యులు కే.రామ్మూర్తి నాయుడుతో, కేంద్ర మంత్రివర్యులు పెమ్మసాని చంద్రశేఖర్ తో డాక్టర్ లక్ష్మి దద్దాల బుచ్చిబాబు భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకువచ్చేందుకు అమెరికా రాయబార కార్యాలయం తో సంప్రదింపులు జరిపి ముండ్లమూరుకు వచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆమె కోరారు. దీనిపై సంబంధిత మంత్రులు నారా లోకేష్, రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ కూడా దద్దాల బుచ్చిబాబు భౌతికకాయాన్ని స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడినట్లు, సానుకూలంగా స్పందించినట్లు డాక్టర్ లక్ష్మి తెలిపారు. దీనిపై తానా సభ్యులుతో కూడా మాట్లాడినట్లు డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి తెలిపారు.





## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎరిక్షన్ బాబు

పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: మండలంలోని వై.చెర్లోపల్లి గ్రామంలో గుంటక వారి వివాహ మహోత్సవంలో పాల్గొని నూతన వధూవరులను యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు ఆశీర్వదించారు. టిడిపి మండల అధ్యక్షులు ఏరువా మల్లికార్జునరెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, కొప్పుల సుబ్బారెడ్డి, దొడ్డ శేషాద్రి, రావికింది సుబ్బరత్నం, జనసేన అధ్యక్షులు కేతి మురళి, కూటమి నాయకులు పాల్గొన్నారు.



## ఆకట్టుకున్న జెవివి మ్యాజిక్ షోలు

మార్కాపురం, మేజర్‌న్యూస్: స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జన విజ్ఞాన వేదిక వార్షిక మహాసభ సందర్భంగా ఏర్పాటుచేసిన మ్యాజిక్ షో విద్యార్థులను ఆకట్టుకుంది. గాలిలో తేలియాడే ఋషి వేషధారణ ప్రజలను ఎంతో ఆకట్టుకుంది. గాజుపెంకులపై నడవడం, ఇనుప మేకులపై కూర్చోవడం, మండుతున్న కర్పూరాన్ని మింగటం నీళ్లతో దీపాలను వెలిగించడం వంటి ప్రదర్శనను వీటి వెనకాల దాగి వున్న సైన్స్ సూత్రాలను విద్యార్థులకు వివరించారు.

## శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి, గంగమ్మ దేవతల పునః విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం



పెద్దదోర్నాల,మేజర్‌న్యూస్: మండలంలోని కటకానిపల్లె గ్రామంలో స్వస్తిశ్రీ చాంద్రా మానేనా శ్రీ క్రోధి నామ సంవత్సర శ్రావణ బహుళ తదియ ఈనెల 22 గురువారం ఉదయం 8:38 నిమిషాలకు ఉత్తరభాద్ర నక్షత్ర యుక్త కన్య లగ్న పుష్కరాంశమునందు కటకానిపల్లి గ్రామం నందు వేంచేసియున్న శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవి, సహిత గంగమ్మ, పోతురాజు స్వామి, నాగేంద్ర స్వామి, చెంచు దేవతల పునః ప్రతిష్ఠ మహోత్సవం త్రయాహ్నిక దీక్ష పూర్వకంగా యాగశాల పురస్సముగా జరుపుకొనుటకు పెద్దలు దైవజ్ఞులు నిర్ణయించారు. భక్తులందరూ ఈ దివ్య యంత్ర, విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవానికి విచ్చేసి జరుగునటువంటి కార్యక్రమంలో పాల్గొనాలన్నారు.



## కాశయ్య కుటుంబాన్ని పరామర్శించిన ఎరిక్షన్ బాబు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలో టీడీపీ నాయకులు వల్లభనేని కాశయ్య తండ్రి కాశయ్య అనారోగ్యంగా ఉండటంతో వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబాన్ని యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పరామర్శించారు. టీడీపీ మండల కన్వీనర్ ఏరువా మల్లికార్జునరెడ్డి, బట్టు సుధాకర్ రెడ్డి, దొడ్డ శేషాద్రి, రావికింది సుబ్బరత్నం, షేక్ మంజూర్, కొప్పుల సుబ్బారెడ్డి, జనసేన అధ్యక్షులు కేతి మురళి, కూటమి నాయకుల పాల్గొన్నారు.

# శాస్త్రీయ దృక్పథం ద్వారానే సుస్థిరాభివృద్ధి సాధ్యం

### జెవివి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం.గేయానంద్

మార్కాపురం, మేజర్‌న్యూస్: శాస్త్రీయ దృక్పథం ద్వారానే సుస్థిరాభివృద్ధి సాధ్యమని, సైన్సును, శాస్త్రీయ పద్ధతులను ప్రోత్సహించేందుకు ప్రభుత్వాలు కట్టుబడి ఉండాలని మాజీ ఎమ్మెల్సీ జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ గేయానంద్ అన్నారు. ఆదివారం మార్కాపురం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జిల్లా జెవివి 18వ వార్షిక మహాసభలలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సభకు జెవివి జిల్లా ఆరోగ్య కన్వీనర్ నాయకులు డాక్టర్ బి.శరత్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా గేయానందు మాట్లాడుతూ జాతీయ అంతర్జాతీయ పరిశోధనలను తెలియజేసే విజ్ఞాన ప్రసార వంటి సంస్థలను మూసివేయుట పరిశోధనలకు బడ్జెట్లో నిధులు కేటాయించకపోగా పాఠ్య పుస్తకాల్లో కొన్ని సైన్స్‌కు సంబంధించిన అంశాలను తొలగించడం జరిగిందన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుర్రా రామారావు మాట్లాడుతూ యువత మద్యం మత్తుకు బానిసలు అవుతున్నారని తల్లిదండ్రుల పర్యవేక్షణ కొరవడిందని, ప్రభుత్వం చట్టాలను కఠినంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సమాజాన్ని మార్పు చేయడానికి జెవివి కార్యకర్తలు కృషి చేయాలన్నారు. జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు డాక్టర్ పి.స్వరూపారెడ్డి



మాట్లాడుతూ స్మార్ట్ ఫోన్లకే అధిక సమయాన్ని కేటాయించడం వల్ల విద్యార్థులలో ఆలోచనాశక్తి తగ్గిపోవడంతో పాటు నైతిక విలువలు దిగజారిపోతున్నాయన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి సిహెచ్ జయప్రకాష్ మాట్లాడుతూ వార్షిక నివేదికను వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎన్.శ్రీనివాసులు కార్యదర్శి దేవప్రసాద్, రాష్ట్ర కమిటీ సభ్యులు యు.భాస్కర్, వి.మాలకొండ రెడ్డి, షేక్ బషీరున్నీసా బేగం, యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఓ.వీరారెడ్డి, గౌరవ సలహాదారులు కే.సుబ్రహ్మణ్య చారి, జిల్లా కోశాధికారి బి.తిరుమలయ్య, నాయకులు జెడ్ రమణయ్య, కాజా హుస్సేన్, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు, జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## తల్లి జ్ఞాపకార్థం పేద వృద్దులకు చీరలు, దుప్పట్లు పంపిణీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్ః తల్లితండ్రులపై తమకున్న ప్రేమను చాటుకోవటానికి వారి జ్ఞాపకార్థం సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ సమాజానికి ఆదర్శంగా నిలుస్తున్నారు. చీమకుర్తి పట్టణానికి చెందిన శ్రీ అభయ కళారాధన సాంస్కృతిక సాహిత్య సేవా సంస్థ, శ్రీ అభయ సేవా ఫౌండేషన్ సంస్థల వ్యవస్థాపక అధ్యక్షులు డా. మద్దాళి మాధవరావు తన తల్లి మద్దాళి రాజమ్మ 24వ వర్ధంతిని పురస్కరించుకొని చీమకుర్తిలోని తెలుగు బాప్టిస్ట్ చర్చిలో పేద వృద మహిళలకు చీరలు, దుప్పట్లు, పండ్లును డా.మద్దాళి మాధవరావు చేతుల మీదగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డా.మద్దాళి మాధవరావు మాట్లాడుతూ అమ్మ ఓ జ్ఞాపకం అని కొనియాడారు. తొలుత మద్దాళి రాజమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళులర్పించారు. ప్రతి సంవత్సరం తన తల్లి,తండ్రుల వర్ధంతి రోజున పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.పద్మ, పి.కోటిరత్నం, కె.కోటమ్మ, యం.శేషమ్మ, యం.సునీత, కె.మార్కు, ఎస్.శ్యామ్‌సన్, ఫిలిప్, శాంతమ్మ, ఎం.శ్యాంసన్ తదితరులు పాల్గొన్నారు.

## కోర్కెలు తీర్చే తల్లి గుంటి గంగాభవాని



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు గంగవరం పంచాయతీ పరిధిలోని ప్రముఖ పుణ్య క్షేత్రంగుంటి గంగ సన్నిధిలో గంగా భవానీ అమ్మవారికి భక్తులు ఆదివారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజారి మెట్ల బాలరాజు, అమ్మవారి మూల విరాట్ ను ప్రత్యేకంగా అలంకరించారు. ఆలయ అర్చకులు ఎన్. కామేశ్వర శర్మ, ప్రకాశరావు శర్మ అమ్మవారికి అభిషేకాలు, కుంకుమార్చన పూజలు నిర్వహించారు. అమ్మవారికి నైవేద్యాలు, పొంగళ్లు సమర్పించారు. కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరొందిన అమ్మవారిని దర్శించుకోవడానికి జిల్లాలోని పలు ప్రాంతాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చారు. భక్తులు పొంగళ్లు పెట్టి మొక్కులు చెల్లించారు. భక్తులకు అసౌకర్యం కలగకుండా ఆలయ ఈఓ పి.కార్తీక్, చైర్మన్ కొసన గురుబ్రహ్మం, ఆర్ఎ కోట శ్రీనివాసరావు, సిబ్బంది పర్యవేక్షించారు.

## కుక్కను తప్పించబోయి ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన ఆటో

### - పలువురికి గాయాలు

పెద్ద దోర్నాల, మేజర్‌న్యూస్: పట్టణంలోని హిందుస్థాన్ పెట్రోలియం పెట్రోల్ బంకు సమీపంలోని గ్రామ సచివాలయం-2 వద్ద రోడ్డుకు అడ్డంగా కుక్క అడ్డు రావడంతో అదుపుతప్పి ఆటో స్కూటీని ఢీకొనడంతో స్కూటీపై ప్రయాణిస్తున్న అల్లూరయ్య అనే వ్యక్తి గాయపడ్డాడు, ఆటోల ప్రయాణిస్తున్న ఎన్.ఈదయ్య (19), బి.శ్రీనివాసులు(27), కే.వెంకట శివ గోపి, డి.కాసిం, జి.సువర్ణరాజ్ గాయపడ్డారు. సమాచారం అందుకున్న 108 సిబ్బంది ఇయంటి, పైలెట్ ప్రతాప్ 108 వాహనంలో పెద్దదోర్నాల ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. గాయపడిన వీరికి ప్రభుత్వ వైద్యులు చికిత్స అందించారు, గాయపడిన వారు స్థానికంగా ఒక సప్లయర్స్ దుకాణంలో పనిచేస్తూ కార్మికులు ఆటోలో తమ సామాగ్రిని తీసుకొని వచ్చేందుకు వెళ్తున్న క్రమంలో ఈ రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.



## అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్ పట్టివేత

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చెల్లారెడ్డి పాలెం పంచాయితీ చింతల వాగు సమీపంలో అర్ధరాత్రి ఇసుక అక్రమంగా తరలిస్తున్నారని అంజన విశ్వసనీయ సమాచారం మేరకు వేటపాలెం ఎస్సై దాడి నిర్వహించి ఇసుకతో ట్రాక్టర్ ను పట్టుకోవడం జరిగింది. చల్లారెడ్డిపాలెం పులి వాసుకు చెందిన ట్రాక్టర్‌లో గొర్ల సురేష్ అనే ట్రాక్టర్ డ్రైవర్ సుమారు రూ.4వేలు విలువ చేసే నాలుగు టన్నుల ఇసుకను అక్రమంగా తరలిస్తునట్లు ఎస్సై తెలిపారు. ముద్దాయిని అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేయడం జరిగింది అన్నారు.

## దగ్గుపాటి పురందేశ్వరికి ఉదయ శంకర్ అభినందనలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి దక్షిణాది రాష్ట్రాలు కేరళ, తమిళనాడు, పుదుచ్చేరిలో పార్టీ బలోపేతం చేయడానికి పార్టీ సభ్యత్వాన్ని పెంచడం కోసం ఇంఛార్జిగా నియమించడం శుభపరిణా మన్నారు. ఆంధ్ర ప్రదేశ్‌లో భారతీయ జనతా పార్టీని అధికారం దిశగా నడిపించిన ఈ మూడు రాష్ట్రాలలో రాబోయే ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ అధికారంలోకి రావాలని ఆశిస్తూ పురంధేశ్వరికి అభినందనలు తెలియచేశారు.



## బ్రాహ్మణ ఆరామ క్షేత్రం కార్యాలయం గది ప్రారంభం

అద్దంకి, మేజర్ న్యూస్: అద్దంకి సీమ బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో పాత శివాలయం వద్ద అద్దంకి సీమ బ్రాహ్మణ ఆరామ క్షేత్రం మొదటి అంతస్తులో కార్యాలయం గది ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం జరిగింది. గదినిర్మాణానికి అద్దంకికి చెందిన ధర్మవరపు చారిటీస్ 3 లక్షల రూపాయలతో గదినిర్మించి ప్రారంభించారు. బ్రాహ్మణ బంధువులు ఈ అపర కర్మల భవనాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఆరామ క్షేత్రం ఆధునికీకరణ, మొదటి ఫ్లోర్ నిర్మాణానికి సుమారు 19 లక్షల రూపాయలు విరాళాలుగా సేకరించి పూర్తిచేసినట్లు బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు జమ్మలమడక హనుమంతరావు, కార్యదర్శి ఈదర శివప్రసాద్, కోశాధికారి నాగరాజు తెలియజేశారు. కార్యక్రమంలో పూర్వాధ్యక్షులు విశ్రాంత ప్రధానోపాధ్యాయులు పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, ధర్మవరపు శ్రావణ్ కుమార్, సంఘ గౌరవ అధ్యక్షులు లక్కరాజు చంద్రశేఖర్, ఉపాధ్యక్షులు వామరాజు వెంకటేశ్వరరావు, సభ్యులు డి వెంకటరత్నం , కె యన్ జి శ్రీనివాస్, ధర్మవరపు చారిటీస్ వారు వెంకట అప్పారావు, శ్రీనివాసరావు, సప్తాచలశర్మ, ఆదిపూడి మోహన్ రావు, దుర్భాకుల సుబ్రహ్మణ్యం,మంచికలపాటి రాధాకృష్ణ మూర్తి, గాలి భావన్నారాయణ, సీతారామయ్య, వెంపరాల సత్యం తదితరులు పాల్గొన్నారు.



## దుకాణాలపై తూనికలు, కొలతల అధికారులు దాడులు

అద్దంకి , మేజర్ న్యూస్: అద్దంకి పట్టణంలోని పలు మాంసం, బియ్యం దుకాణాల్లో బాపట్ల తూనికలు, కొలతలు అధికారులు ఆదివారం దాడులు నిర్వహించారు. ఐదు మాంసం దుకాణాలు, ఒక బియ్యం దుకాణంపై కేసులు నమోదు చేశారు. తూకంలో తేడాలున్నట్లు గుర్తించిన ఒక బియ్యం, రెండు మాంసం దుకాణాలపై కేసులు నమోదు చేశారు. ఐదు మాంసం దుకాణదారులు కాటాలపై ముద్రలు లేని కారణంగా కేసులు నమోదు చేసినట్లు బాపట్ల తూనికలు,కొలతల అధికారి నాగేశ్వరరావు తెలిపారు. 25 కిలోల బియ్యం బస్తాకు గాను 24,180 కిలోలు, 900 గ్రాముల మాంసంను కిలోగా విక్రయిస్తున్నట్లు అధికారి గుర్తించారు. ఇకపై తరచుగా తనిఖీలు నిర్వహిస్తామని, ఆసమయంలో సంబంధిత పత్రాలు అందుబాటులో ఉంచాలని వివరించారు. లేనట్లయితే అపరాధరుసుము విధిస్తామన్నారు.

## ప్రజలకు రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు

- మంత్రి డా. డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి



ఒంగోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర మంత్రి డాక్టర్ డోల బాలవీరాంజనేయస్వామి రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలను తెలియజేశారు. అన్నాచెల్లెళు అక్కా తమ్ముళ్ల మధ్య ఆప్యాయత, ప్రేమకు ప్రతి రూపమే రాఖీ పండుగ. సోదరభావంతో ప్రేమానురాగా లతో ప్రతి సంవత్సరం శ్రావణ మాసం పౌర్ణమి నాడు, రాఖీలు కట్టుకుంటూ జరుపుకునే రాఖీ పండుగ, భారతీయ సంస్కృతీ సాంప్రదాయాల్లో అనాది నుంచి కొనసాగుతోంది. అన్న క్షేమాన్ని కోరుతూ చెల్లెలు పడే తపన చెల్లికి ఏ కష్టం వచ్చినా అండగా ఉండి భరోసా ఇవ్వాలని అన్న పడే ఆరాటం. వీటికన్నా స్వచ్ఛమైన ప్రేమ, ఎన్నికోట్లు ఖర్చుపెట్టినారాదు. అలాంటి అన్నా చెల్లెల అనుబంధానికి, జిల్లా ప్రజలందరికీ రాఖీ పౌర్ణమి శుభాకాంక్షలు తెలిపారు.

## నూతన వధువును ఆశీర్వదించిన పువ్వాడి



పామూరు, మేజర్‌న్యూస్: మండలంలోని తూర్పు కోడిగుడ్లపాడు గ్రామానికి చెందిన దారపనేని రాజేంద్ర, అన్నపూర్ణమ్మల కుమార్తె పవిత్ర వివాహ మహోత్సవంలో తెలుగుదేశం పార్టీ పామూరు మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు నూతన వధువుకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు. పువ్వాడి వెంకటేశ్వర్లు( బిల్డర్), పువ్వాడి రామారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, మన్నం రమణయ్య, దారపనేని కొండబాబు, దేవరపు మాల్యాద్రి తదితరులు పాల్గొని నూతన వధువుకు అక్షింతలు వేసి ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

## ఎట్టకేలకు ఎస్సీ కమిషన్ చొరవతో బాధితులకు న్యాయం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: రాష్ట్ర ఎస్సీ కమిషన్ చొరవతో పెసర్లంక గ్రామంలో దళిత కుటుంబానికి న్యాయం జరిగిందని బాధితుడు యన్నం సురేష్ ఆదివారం తెలిపారు. భట్టిప్రోలు విలేకరులతో మాట్లాడుతూ మండలం లోని పెసర్లంక గ్రామంలో జూన్ 18 న జరిగిన ఘటనపై రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ మారుమూడి విక్టర్ ప్రసాద్ స్వయంగా పెసర్లంక గ్రామంలోని ఘటనా స్థలానికి వచ్చి పంట పొలంలో నుండి అక్రమంగా నిర్మించిన రోడ్డును పరిశీలించారన్నారు.దళిత కుటుంబం పై దాడి చేసి,పలు రకాలుగా దుర్భాషలాడి దౌర్జన్యంగా పంటను ధ్వంసం చేసి అక్రమంగా భూమిని ఆక్రమించుకుని పొలం మధ్యలో నుండి వేసిన రోడ్డు ను ఆయన పరిశీలించార న్నారు. ఒక దళిత కుటుంబానికి పూర్తిగా అన్యాయం జరిగిందని, అక్రమంగా వేసిన రోడ్డును వెంటనే తొలగించాలని,ఎవరైతే నిందితులు ఉన్నారో వారి పై కేసు నమోదు చేయండని అధికారులను ఆదేశించారు.ఈ మేరకు రేపల్లె ఆర్డీఓ, రేపల్లె డిఎస్పి లకు సమన్లు జారీ చేచినట్లుసురేష్ తెలిపారు.ఈనెల 20వ తేదీ కల్లా రోడ్డును తొలగించి నిందితులపై కేసు నమోదు చేయండి లేని పక్షంలో ఎస్సీ కమిషన్ కార్యాలయానికి రావాలని సమన్లు జారీ చేయడం జరిగిందని తెలిపారు.శనివారం రేపల్లె ఆర్డీఓ పెసర్లంక గ్రామానికి విచ్చేసి వివాదాస్పదమైన పొలంలో అక్రమంగా నిర్మించిన రోడ్డును పరిశీలించారు.ఆర్డీఓ ఆదేశాల మేరకు ఆదివారం వీఆర్వో లు జక్రయ్య,అంబటి ప్రసాద్,మరియు రెవిన్యూ సిబ్బంది యన్నం సురేష్ పంట పొలంలో అక్రమంగా నిర్మించిన రోడ్డును తొలగించారని సురేష్ తెలిపారు.నిందితులపై అధికారులు తీసుకునే చర్యలపై కమిషన్ 20వ తేదీ ఏ విధంగా చర్యలు తీసుకోబోతుందో తెలియాల్సి ఉందని సురేష్ తెలిపారు.

# శ్రీరామస్మరణతో పులకించిన భక్తకోటి

- వైభవంగా హనుమాన్ విగ్రహ ప్రతిష్ట
- దేవతామూర్తుల ప్రతిష్టలు మారుమోగిన హనుమాన్ కీర్తనలు





నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: భక్త జనకోటి మధ్య శ్రీరామస్మరణతో పులకించిన మద్దిరాలపాడు ఆదివారం నాడు వేద పండితుల నిర్ణయించిన కాలమానం ప్రకారం ఎనిమిది గంటల 59 నిమిషాలకు 29 ప్రసన్నాంజనేయ విగ్రహముతో పాటు శిఖరము ధ్వజ యంత్రము సరస్వతి వినాయక నాగేంద్ర స్వామి దత్తాత్రేయ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వేద పండితులు అచ్చితానంద శర్మ గారు నిర్వహించారు ఈ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించే ముందు శ్రీరామ కళ్యాణ కార్యక్రమం ముందుగా నిర్వహించారు ఈ కార్యక్రమానికి భక్తులు మండలంలోని అనేక గ్రామాల నుండి భారీగా చేరుకుని శ్రీరామ ఓ రామ శ్లోకంతో మారుమోగించారు. అనంతరం దేవస్థానం చుట్టూ ప్రత్యక్ష నిర్వహించిన భక్తులు దేవతా మూర్తులు విగ్రహాలను దాతలు సహాయంతో ఏర్పాటు చేశారు అనంతరం సందర్భంగా నిర్వహించి భక్తుల కోలహాల మధ్య స్వామివారికి నూతన వస్త్ర సమర్పించారు భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసిన కమిటీని పలువురు అభినందించారు అన్న దాన కార్యక్రమానికి సుమారు ఐదువేల మంది పాలు 5000 మంది ఏర్పాటు చేశారు మద్దిరాలపాడు గ్రామ ంలో స్వామి కళ్యాణం విగ్రహావిష్కరణలో జరగడంతో పెద్ద ఎత్తున బంధువులు రాకతో ప్రతి ఇంట నూతన శోభ సంతరించుకుని గ్రామంలోని బంధువులతో కోలాహలంగా మారింది. ఈ కార్యక్రమంలో భక్తులతో పాటు పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. ఏర్పాట్ల ను ఆలయ నిర్వహణ నెప్పల కృష్ణమూర్తి, గుమ్మడి సురేష్, తాళ్లూరి కృష్ణారావు, మెప్పల శ్రీకాంత్, కాటా శ్రీనివాసరావు, తాళ్లూరు అంజిబాబు, నెప్పుల నాగభూషణం, పెనుబోతు సునీల్, నెప్పల శివ, కొమ్మినేని భాస్కరరావు, చెరుకూరు సుబ్బారాయుడు పాల్గొన్నారు.

## 'గ్రీన్ ఎనర్జీ ఛాంపియన్' గా ఆంధ్రప్రదేశ్ కు అవార్డు






ఒంగోలు, మేజర్‌న్యూస్: తమిళనాడు కోయంబత్తూర్ వేదికగా జరిగిన ఇండియన్ విండ్ పవర్ అసోషియేషన్ మీటింగ్ లో ఆంధ్రప్రదేశ్ కీలక అవార్డ్ ను సొంతం చేసుకుంది. 2023-24 ఏడాదికి సంబంధించి ఏపీని 'గ్రీన్ ఎనర్జీ ఛాంపియన్' గా ఇండియన్ విండ్ పవర్ అసోషియేషన్ గుర్తించింది. ఈ మేరకు అవార్డ్ ను ప్రకటించింది. ఈ అవార్డ్ ను విండ్ ఎనర్జీ జాయింట్ సెక్రటరీ లలిత్ బోరా గారి చేతుల మీదుగా MD & CEO, AP సోలార్ పవర్ కార్పొరేషన్ లిమిటెడ్ డా. ఎం. కమలాకర్ బాబు అందుకున్నారు. ఈ అవార్డ్ కోసం మహారాష్ట్ర, తమిళనాడు, కర్ణాటక వంటి ఇతర రాష్ట్రాలు పోటీపడ్డాయి. అవార్డ్ అందుకున్న అనంతరం ఎండీ కమలాకర్ బాబు మాట్లాడారు... 2014-19 మధ్య కాలంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారు రెన్యూవబుల్ ఎనర్జీకి ఇచ్చిన ప్రాధాన్యతే ఆంధ్రప్రదేశ్ ను గ్రీన్ ఎనర్జీ ఛాంపియన్ గా నిలబెట్టినట్లు కమలాకర్ బాబు పేర్కొన్నారు. గతంలో సీఎం గారు తీసుకున్న చొరవతోనే ఈ ఫలితాలను ఏపీ పొందుతుందని వివరించారు. ఆంధ్రప్రదేశ్ మిగత రాష్ట్రాలతో పోల్చితే రెన్యువబుల్ ఎనర్జీకి పెద్దపీట వేస్తుందని తెలిపారు. ఏపీ న్యూ రెన్యువబుల్ ఎనర్జీకి అవార్డ్ రావడం పట్ల విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ హర్షం వ్యక్తం చేశారు. చంద్రబాబు నాయుడు దూరదృష్టితో తీసుకున్న నిర్ణయాలకు ప్రస్తుతం సత్ఫలితాలు ఇస్తున్నాయని అన్నారు. రెన్యూవబుల్ ఎనర్జీకి ఏపీ పెద్దపీట వేస్తుందని తెలిపారు.

## సంకటి శివ నాగయ్యకు నివాళులర్పిస్తున్న ఆమంచి



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ప్రముఖ కాంగ్రెస్ వాది, సేవా తత్పరుడు,స్నేహశీలి స్వర్గీయ సంకటి నాగయ్య మృతి సమాజానికి తీరని లోటని జనసేన నాయకులు ఆమంచి సోములు అన్నారు. కొల్లూరు మండలం ఆవుల వారి పాలెంలో స్వర్గీయ వంగవీటి మోహన రంగా కాంస్య విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమానికి వెళుతున్న సోములు,తన చిన్ననాటి స్నేహితుడైన సంకటి నాగయ్య విగ్రహానికి పూల మాలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి రవీంద్ర, పానుగంటి నాగేశ్వర రావు, వేల్పూరి నాగేశ్వరావు,లంకా ప్రసాద్,ఎర్రంశెట్టి శంకర్,వేల్పూరి నాగేశ్వరరావు తదితర టిడిపి, జనసేన పార్టీ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# వైద్య విద్యార్థిపై అత్యాచారం, హత్య దారుణం: తేళ్ల అరుణ



ఒంగోలు, మేజర్‌న్యూస్: మేము ఆటబొమ్మ లమా...? మాకు ప్రాథమిక హక్కులు కూడా లేవా...? మాకు స్వేచ్ఛలేదా..? స్త్రీ అంటే కేవలం శరీరమేనా...? స్త్రీ శరీరం పురుషుడిని పుట్టించే దేవాలయమే గానీ అనుభవించే ఆట వస్తువు కాదని నరసం (నవ్యాంధ్ర రాష్ట్ర రచయిత్రుల సంఘం) రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ళ అరుణ హెచ్చరించారు. కోల్ కతా వైద్య విద్యార్థినిపై ఈ నెల 9 వ తేదీన జరిగిన అమానుషమైన అత్యాచారం, హత్య ఘటనపై ఆదివారం సాయంత్రం స్థానిక ఒంగోలులోని నరసం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కవయిత్రుల సమ్మేళనంలో ఆమె ఈ విధంగా స్పందించారు.కార్యక్రమానికి ప్రకాశం జిల్లా నరసం అధ్యక్షురాలు డాక్టర్ మున్నంగి రాజకుమారి అధ్యక్షత వహించారు. జరిగిన దుర్ఘటన పై ప్రరవే అధ్యక్షురాలు రాజ్యలక్ష్మి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు.ఈ కవి సమ్మేళనంలో నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శ్రీమతి సింహాద్రి జ్యోతిర్మయి, ప్రకాశం జిల్లా నరసం అధ్యక్షు రాలు డాక్టర్ మున్నంగి రాజకుమారి, ప్రకాశం జిల్లా నరసం ప్రధాన కార్యదర్శి మారేపల్లి సూర్యకు మారి, ఝాన్సీ దుర్గ, కోశాధికారి బీరం అరుణ, పరాంకుశం కృష్ణవేణి, ప్రజాస్వామ్య రచయిత్రుల వేదిక అధ్య క్షురాలు రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొని జరిగిన హృదయవిదారక ఘటనపై తమ కవిత్వంతో స్పందిం చారు. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాల్సిన బాధ్యత ప్రతి ఇంటిపై, సంస్థపై, సమా జంపై, ప్రభుత్వాలపై ఉందని నరసం రాష్ట్ర ఉపాధ్య క్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి అన్నారు. తదనంతరం మెడికో మృతికి ఒక్క నిమిషం మౌనం పాటించి, నల్ల బ్యాడ్జీలు ధరించి, కొవ్వొత్తులువెలిగించి ఆమెకు శ్రద్ధాంజలి ఘటించి, నినాదాలు చేశారు. ఈ కార్యక్ర మంలో మహిళాభ్యుదయ సమితి సభ్యులు పాల్గొన్నారు.

## శుభకార్యాల్లో ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్







ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు శాసన సభ్యులు దామచర్ల జనార్ధన్ ఆదివారం ఒంగోలులో పర్యటించారు. నగరంలో జరిగిన పలు శుభకార్యాల్లో పాల్గొన్నారు. ముందుగా ఒంగోలు నగరంలోని 35వ డివిజన్‌లో వేముల తిరుమలేష్ అపార్టుమెంట్ శంకు స్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం కర్నూ ల్ రోడ్డు నందు హనుమన్ కార్ యాకసర్వీస్‌ను ప్రారంభించారు. అక్కడ నుండి ఒంగోలు మండలం మండువారిపాలెం గ్రామంలో రావి వెంకట శంకర్ బాబు కుమార్తె వివాహ వేడుకల్లో పాల్గొన్నారు. అనం తరం మండల పరిధిలోని యరజర్ల గ్రామంలో చేన్నుపాటి సురేష్ బాబు కుమార్తె ఓణిల వేడుకల్లో పాల్గొన్నారు. అక్కడ నుండి కొత్తపట్నం మండలం మడనూరు గ్రామంలో బండారు వెంకట భాస్కర్ రావు కుమార్తె వివాహ వేడుకలో పాల్గొని నూతన వధూవ రులను ఆశీర్వదించారు. ఈ కార్యక్ర మాల్లో దామచర్ల వెంట పార్టీ ముఖ్య నేతలు ఉన్నారు.

# ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

పంగులూరు, మేజర్‌న్యూస్: రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు, శంకర్ కంటి ఆసుపత్రి, గరిమిడి జగన్మోహన్ రావు ఆధ్వర్యంలో మండలంలోని ముప్పవరం గ్రామంలో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన లభించింది. 145 మంది ని వైద్యులు పరీక్షించి అందులో 90 మందికి కంటి శుక్లముల ఆపరేషన్లు చేయాలని నిర్ణయించారు. ముప్పవరం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల దగ్గర ఏర్పాటు చేసిన ఈ వైద్య శిబిరాన్ని రేణింగవరం ఎస్సై బి. వినోద్ బాబు, గరిమిడి జగన్మోహన్రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎస్సై వినోద్ బాబు మాట్లాడుతూ రోటరీ క్లబ్ ఆఫ్ పంగులూరు ఆధ్వర్యంలో ఇలాంటి వైద్య శిబిరాలు నిర్వహించటం చాలా ఆనందం అన్నారు. ఇందుకు శంకర్ కంటి ఆసుపత్రి సహకారం ఉండటం కూడా మంచి పరిణామం అన్నారు. ఈ ప్రాంతంలోని పేదలకు ఇది ఒక వరమని, దీని ద్వారా ఈపాటికి వేలాదిమంది కంటి శుక్లముల ఆపరేషన్లు కూడా చేయించుకొన్నారని చెప్పారు. రోటరీ సభ్యులు గరిమిడి జగన్మోహన్ రావు





మాట్లాడుతూ, ఈ వైద్య శిబిరాలను భవిష్యత్తులో కూడా రోటరీ క్లబ్ ఆఫ్ పంగు లూరు నిర్వహిస్తుందని, మండలంలోని పేదలంతా ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని కోరారు. ఆపరేషన్ చేయటానికి ఎంపిక చేసిన వారంతా సకాలంలో హాజరయ్యి ఆపరేషన్ చేయించుకోవాలని కోరారు. శంకర్ కంటి ఆసుపత్రి వైద్యులు డాక్టర్ బిపిన్, డాక్టర్ ఉష, డాక్టర్ మారియాలు ఈ శిబిరంలో పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ పంగులూరు ప్రెసిడెంట్ షేక్ కాలేషవలి, సెక్రటరీ బత్తుల వీరనారాయణ, కోశాధికారి జాగర్లమూడి సుబ్బారావు ( జెకెసి), రోటరీ క్లబ్ మాజీ అధ్యక్షులు కరణం హనుమంతరావు,కుక్క పల్లి ఏడుకొండలు, అల్లం లేని బ్రహ్మానంద స్వామి, వడ్డవల్లి వీరనారా యణ, బాచిన వెంకట రామారావు, పోతిన ప్రసాద్, ముప్పవరం హై స్కూలు ప్రధానోపాధ్యాయులు పుచ్చకాయల ప్రసాద్, పి.ఈటి రాయిని శేషగిరిరావు, శంకర్ కంటి ఆసుపత్రి క్యాంపు ఇన్చార్జి రాంబాబు, ఎన్.సి.సి. విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## శాఖా గ్రంథాలయంలో చదవడం మాకిష్టం



టంగుటూరు, మేజర్‌న్యూస్: మండలంలోని శాఖా గ్రంథాలయంలో ఆదివారం చదవటం నాకిష్టం కార్యక్రమం జరిగినది. ఈ కార్యక్రమంలో పిల్లలందరూ చక్కగా పాల్గొని ఇష్టపడి చదువుతున్నారు. గ్రామస్తులు తమ పిల్లలను గ్రంథాలయానికి అలవాటుగా పంపడం వలన పిల్లలు విజ్ఞానాన్ని పెంచుకుంటున్నారన్నారు. పిల్లలు ఎక్కువగా గ్రంథాలయాన్ని ఉపయోగించుకోవాలని శాఖా గ్రంథాలయం గ్రంథాలయ నిర్వాహకుడు గుమ్మడి వర్ధన రాజు కోరారు.

## వివాహ వేడుకల్లో ఎంపీపీ తాటికొండ



తాళ్లూరు, మేజర్‌న్యూస్: మండలంలోని మాధవరం గ్రామంలో పార్టీ కార్యకర్త రావులపల్లి చిన్న వెంకటేశ్వర్లు కుమారుని వివాహ కార్యక్రమంలో ఎంపీపీ తాటికొండ శ్రీనివాసరావు, పార్లమెంటు కార్యవర్గ సభ్యులు శాగం కొండారెడ్డి వల్లభనేని సుబ్బయ్య, బిసి సెల్ నాయకులు పిన్నిక రమేష్ బాబు, పాశం సూరిబాబు నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపారు. గ్రామ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెల్ ఫోన్ పోగొట్టుకున్న వ్యక్తికి అందజేసిన ఎస్ఐ ఆర్ స్వామి శ్రీనివాస్




పిట్లలవాని పాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని చందోలు గ్రామానికి చెందిన ఫయాజ్ ఇటీవల తన సెల్ ఫోన్ ను పోగొట్టుకున్నాడు.సెల్ ఫోన్ పోయిందని ఫయాజ్ చందోలు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు.దీంతో ఎస్ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ దర్యాప్తు చేపట్టి సెల్ ఫోన్ ఎక్కడ పోయిందో ట్రేస్ చేసి సెల్ ఫోన్ ను కనుగొన్నారు.ఆదివారం చందోలు పోలీస్ స్టేషన్లో ఎస్ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ ఫయాజ్‌కు సెల్ ఫోన్ ను అందజేశారు.తన సెల్ ఫోన్‌ను కనుగొని అందజేసినందుకు ఈ సందర్భంగా ఎస్ఐ ఆర్.స్వామి శ్రీనివాస్ కు ఫయాజ్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేడు అల్లూరు గ్రామంలో విద్యుత్ అంతరాయం



పిట్లలవానిపాలెం, మేజర్‌న్యూస్: నేడు ఉదయం 8.00 గం నుండి మధ్యాహ్నం 3.00 గం ల వరకు అల్లూరు గ్రామం లో విద్యుత్తు లైన్స్ కింద వున్న చెట్లు నరకబడును. కావున అల్లూరు గ్రామంలో కరెంటు ఆపటం జరుగుతుంది.కనుక గ్రామ ప్రజలందరూ సహకరించలని విద్యుత్‌శాఖ ఏ ఇ, కె చంద్ర శేఖర్ కోరారు.

## 1200 బెల్లపు ఊట ధ్వంసం

గిద్దలూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు జిల్లా (సెబీ ) అడిషనల్ సూపర్డెంట్, మార్కాపురం అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపర్డెంట్ వారి ఆదేశాల మేరకు గిద్దలూరు సెబీ సీఐ, వారి సిబ్బందితో కలిసి సెబీ నేరములు గురించి దాడులు చేయు చుండగా సెబీ సీఐకి రాబడిన సమాచారం మేరకు గిద్దలూరు మండలంలోని బురుజుపల్లి గ్రామ శివారులో చెరువు కట్ట వద్ద గల ముళ్ళపొదల వద్ద నాటు సారాయి తయారు చేయుచున్న బట్టిని కనుగొనడం జరిగింది. ప్రదేశంలో ముగ్గురు వ్యక్తులు దూరం నుంచి గమనించి నిలుపుదల చేయుటకు ప్రయత్నించగా వారు బురుజు పల్లి గ్రామం వైపు పారిపోవడం జరిగింది. పారిపోయిన వ్యక్తులను బురుజుపల్లి గ్రామస్తులుగా గుర్తించడం జరిగింది. అంతట సదురు ప్రదేశాన్ని పరిశీలించగా మొత్తం ఆరు ప్లాస్టిక్ డ్రమ్ములు కనుగొనడం జరిగింది ఒక్కొక్క దానిలో 200 లీటర్ల పులిసిన బెల్లపు ఊటను (మొత్తం 1200 లీటర్ల బెల్లపు ఊట) కనుగొని



ధ్వంసం చేయడం జరిగింది మరియు 20 లీటర్ల నాటు సారాయిని కూడా కనుగొని సదరు నాటు సారాయిని మధ్య వర్తుల రిపోర్ట్ ప్రకారం సీజ్ చేయడం జరిగింది. అంతటా సదరు పారిపోయిన వ్యక్తులు వివరాలు తెలియాలన్నారు. ఈ దాడుల్లో అధికారులు గిద్దలూరు సెబీ సీఐ ఎస్.కొండారెడ్డి, సిబ్బంది పి.వెంకటేశ్వర్లు, ఎం.సాయి పాల్గొన్నారు.

## 32వ రోజు 'డొక్కా సీతమ్మ' నిత్య అన్నదానం



ఒంగోలు, మేజర్‌న్యూస్: జనసేన పార్టీ ప్రకాశం జిల్లా ప్రచార కమిటీ కో ఆర్డినేటర్ జడ బాలనాగేంద్రం ఒంగోలులో చేపట్టిన డొక్కా సీతమ్మ నిత్య అన్నదాన కార్యక్రమం 32వ రోజుకు చేరుకుంది. అడ్డాల కళ్యాణ్ కుమార్ కుమార్తె అడ్డాల ధృతిశ్రీ పుట్టినరోజు సందర్భంగా పేదలకు అన్నదానం వారి కుటుంబ సభ్యులు నిర్వహించారు. వారు ఎంతో మంచి హృదయంతో అన్నదాన కార్యక్రమానికి ముందుకు వచ్చి ఈరోజు రావడం చాలా అభినందనీయం అన్నారు. అలాగే చిట్టి తల్లి ధృతిశ్రీ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు ఎన్నో చేసుకోవాలని భవిష్యత్తులో ఉన్నతమైన స్థానానికి ఎదగాలని ఆ భగవంతుడు ఆశీస్సులు ఎప్పుడూ ఆ చిట్టితల్లికి ఉండాలని అలాగే వారి కుటుంబ సభ్యులను కూడా భగవంతుడు అన్ని విధాల ఆదుకొని ఇటువంటి సేవా కార్యక్రమాలకు ముందుకు రావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్ పసుపులేటి శ్రీనివాసరావు, అడ్డాల సాయికుమార్‌కి ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు.

## రెడ్ రిబ్బన్ జిల్లాస్థాయి క్విజ్ పోటీలు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాలమేరకు, యూత్ ఫెస్ట్ లో 2024-2025 భాగంగా జిల్లాలోని విద్యార్థులులకు హెచ్ఐవి,ఎయిడ్స్ పై అవగాహన కోసం జిల్లా స్థాయి రెడ్ రిబ్బన్ (క్విజ్) పోటీలను బాపట్ల జిల్లా దిశా క్లస్టర్ (డిస్ట్రిక్ట్ ఇంటిగ్రేటెడ్ స్ట్రాటజి ఫర్ హెచ్ఐవి/ఎయిడ్స్) ఆధ్వర్యంలో జిల్లాలోని బాపట్ల పట్టణంలో సరస్వతి మెమోరియల్ గవర్నమెంట్ స్కూల్ నందు నిర్వహించడం జరిగింది. ఈ జిల్లా స్థాయి రెడ్ రిబ్బన్ (క్విజ్ ) పోటీల కార్యక్రమము లో జిల్లా ప్రభుత్వ స్కూల్స్ నందు ఎనిమిది, తొమ్మిది తరగతులు చదివే విద్యార్థులు జిల్లాలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల యందు ఇంటర్మీడియట్ ఫస్ట్ ఇయర్ చదివే విద్యార్థులు (అబ్బాయిలు, అమ్మాయిలు ) పాల్గొనడం జరి గింది.ఈ కార్యక్రములో భాగంగా జిల్లా డిస్ట్రిక్ట్ లెప్రసీ ఎయి డ్స్, టిబి అధికారి అయినా డాక్టర్ సీవీ రమాదేవి మాట్లాడు తూ జిల్లా స్థాయి రెడ్ రిబ్బన్ (క్విజ్ ) పోటీలను హెచ్ఐ వి/ఎయిడ్స్ వ్యాధి పై అవగాహన కోసం నిర్వహించడం జరిగిందని, ఈ కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రభుత్వ స్కూల్స్ నందు చదివే విద్యార్థులు (అబ్బాయిలు, అమ్మాయిలు) పాల్గొనడం



చాలా సంతోషం అని, విద్యార్థులు అందరూ కూడ హెచ్ఐవి/ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా డిస్ట్రిక్ట్ లెప్రసీ ఎయిడ్స్, టిబి అధికారి అయినా డాక్టర్ సీవీ రమాదేవి, ఏపీసాక్స్ క్లస్టర్ ప్రోగ్రామ్ మేనేజర్ జానీ భాష, జిల్లాలోని వివిధ ప్రభుత్వ స్కూల్స్ నందు చదివే విద్యార్థులు, స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేసే ఐసీటీసీ కౌన్సిలర్ స్వాములు ల్యాబ్ టెక్నీషియన్ వీరాంజనేయులు జిల్లాలోని స్థానిక టీఐ ఎన్జీవో గ్రామశిరి ప్రోగ్రామ్, మేనేజర్ వెంకట్రావు, సిబ్బంది పాల్గొనడం జరిగింది.

## మసీదుకు కుర్చీలు బహూకరణ



జరుగుమల్లి, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని చింతలపాలెం గ్రామంలో ఉన్న ముస్లింలకు సింగరాయకొండ గ్రామానికి చెందిన షేక్ నాయబ్ రసూల్ మసీదుకు రెండు కుర్చీలు బహూకరించినట్లు మత పెద్దలు షేక్ షరీఫ్ తెలిపారు. మసీదుకు రెండు కుర్చీలు ఇచ్చేందుకు ముందుకు వచ్చిన నాయబ్ రసూల్ కుటుంబానికి బాగుండాలంటూ అల్లా నుంచి దువా చేస్తామంటూ షేక్ షరీఫ్ తెలిపారు.

## శ్రీగిరి పవిత్రోత్సవాలకు శాస్త్రోక్తంగా అంకురార్పణ

### 19న విశేష స్నపన తిరుమంజనం

ఒంగోలు, మేజర్‌న్యూస్: పట్టణంలోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠపాలిత శ్రీగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి పవిత్రోత్సవాలు ఆదివారం రాత్రి శాస్త్రోక్తంగా ప్రారంభమయ్యాయి. తిరుపతి నుండి విచ్చేసిన టిటిడి ఆగమ శాస్త్ర పండితులు పరాంకుశం సీతా రామాచార్యులు బృందం, ఆలయ అర్చకు లు వేద పండితుల ఆధ్వర్యంలో శ్రీవారికి సహస్ర నామా ర్చన, పంచాంగ పఠనం, విష్వక్సేన ఆరాధన, పుణ్యాహ వాచనం, మేదినీ పూజ, మృత్సంగ్రహణం, అంకురార్పణ కార్యక్రమాలను భక్తులు ప్రత్యక్షంగా వీక్షించి పులకితగాత్రుల య్యారు. శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్మన్ ఆలూరు ఝాన్సీ రాణి, కార్యనిర్వహణ ధర్మకర్త సివి రామ కృష్ణారావు, ధర్మకర్తలు ఆలూరు వెంకటేశ్వరరావు, ఆలూరు లక్ష్మీకుమారి తదితరులు కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులకు శ్రీవారి ప్రసాదాలను అందజేశారు. ఆలూరు కుమార ఆత్రేయ హిమబిందు ఆలూరు లక్ష్మి కుమారి శ్రీవారికి పట్టు వస్త్రాలను సమర్పించారు. పవిత్ర ఉత్సవాలలో భాగంగా మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు విశేష స్నపన తిరుమంజనం, శ్రీవారికి పవిత్రాల సమర్పణ, సాయంత్రం హోమ కార్యక్రమాలు, రాత్రి 9 గంటలకు శ్రీవారికి ఏకాంత సేవ జరుగుతాయని భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని శ్రీవారి అనుగ్రహానికి పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు.